ఈనాడు
భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 11 ఆగస్టు 2017 | 16 పేజీలు



- ఆర్‌బీఎస్‌కేలో వెలుగులోకి..
- పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్య పరీక్షలు

రేపటి పౌరులు.. జరభద్రం

నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులు. వారు ఆరోగ్యంగా ఉంటేనే రేపటి తరం, సమాజం ఆరోగ్యంగా ఉంటుంది. వాతావరణంలో మార్పులతోపాటు వివిధ రకాల కారణాలతో విద్యార్థులను వ్యాధులు చుట్టుముడుతున్నాయి. చక్కగా చదువుకోవాల్సిన వయస్సులో చిన్నారులను అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ఏడాది కిందట ప్రారంభించిన రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం(ఆర్‌బీఎస్‌కే) పథకంలో వివిధ పాఠశాలల్లో నిర్వహిస్తున్న శిబిరాల్లో పిల్లలకు వైద్య పరీక్షలు చేయగా వారు పలు వ్యాధులతో బాధపడుతున్నట్లు తేలింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో 1,49,559 విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయగా 16,025 మందికి మెరుగైన వైద్య సేవలు అవసరమని ఆర్‌బీఎస్‌కే బృందాలు గుర్తించాయి.

కొత్తగూడెం

గతంలో జవహర్ బాల ఆరోగ్య రక్ష కార్యక్రమం కొనసాగేది. నెలకోసారి ఆయా వసతిగృహాలు, పాఠశాలలను ఈ పథకంలో వైద్యులు సందర్శించి వైద్య సేవలందించేవారు. ఇది ఆశించిన మేర సత్ఫలితాలు ఇవ్వలేదు. పర్యవేక్షణ లోపంతో అభాసుపాలైంది. దీంతో బాలలకు మెరుగైన వైద్యం అందించడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా సంస్థల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడానికి కేంద్రం జాతీయ ఆరోగ్య మండలి ఆర్థిక సహకారంతో ఆర్‌బీఎస్‌కేను ప్రారంభించింది. ఈ పథకం ద్వారా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల పిల్లల, వసతి గృహ విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలి. వాతావరణ మార్పులు, పోషకాహార లోపంతో బాధపడుతూ

మిగతా 2వ పేజీలో



పాఠశాలలో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

అవిభాజ్య ఖమ్మం జిల్లాలో ఆర్‌బీఎస్‌కే లెక్కల ప్రకారం వివిధ వ్యాధులతో బాధపడుతున్న విద్యార్థుల సంఖ్య ఇలా ఉంది..

దంత సమస్య:	4,304
చర్మవ్యాధులు:	2,393
కంటి సమస్యలు:	1,420
రక్తహీనత:	942
చెవి సంబంధిత:	693
శారీరక వైకల్యం:	601
వయసుకు తగ్గట్టు మాటలు రాకపోవటం..	465
ఫిట్స్:	320
పోషకాహార లోపం:	282
బరువు తక్కువగా ఉండటం:	253
ప్రవర్తన లోపాలు	57
గుండెజబ్బు	51
విటమిన్ డి లోపం:	54
విటమిన్ ఎ లోపం:	69
నడక రాకపోవడం:	109
వినికిడి లోపం	183
శ్వాసకు సంబంధించి:	195



సభలో పాట పాడుతున్న గద్దర్



అభివాదం చేస్తున్న టీ-మాస్ ఫోరం నేతలు

విద్యతోనే మెరుగైన సమాజం

తెలంగాణ సామాజిక, ప్రజాసంఘాల ఐక్యవేదిక (టీ-మాస్ ఫోరం) సభలో వక్తలు

అలరించిన గద్దర్ ఆటాపాట

ఖమ్మం మయూరిసెంటర్, న్యూస్‌టుడే

రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా, సామాజిక న్యాయం దక్కాలన్నా విద్య కీలకమని తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీ-మాస్ ఫోరం) రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు, ప్రజాగాయకుడు గద్దర్ అన్నారు. ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో టీ-మాస్

మిగతా 2వ పేజీలో



నగరానికి రానున్న



17న ఖమ్మంలో బాలకృష్ణ 'పైసా వసూల్' చిత్రం ఆడియో విడుదల

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ ఈనెల 17న ఖమ్మం రానున్నారు. బాలకృష్ణ నటిస్తున్న 101వ చిత్రం 'పైసా వసూల్' ఆడియో విడుదల వేడుకను నగరంలో

మిగతా 2లో

విద్యతోనే మెరుగైన సమాజం

(మొదటిపేజీ తరువాయి) పోరం జిల్లా సభ్యులు జ్యులిత, అఫ్జల్, నాగభూషణం, భూక్యా వీరభద్రం, డాక్టర్ పాపారావు అధ్యక్షతన గురువారం జిల్లా సదస్సు నిర్వహించారు. తొలుత ఖమ్మం నయాబజార్ కళాశాల ప్రాంగణం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఓవర్ బ్రిడ్జి మీదుగా మయూరిసెంటర్, బస్టాండ్ సెంటర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి ప్రదర్శన భక్తరామదాసు కళాక్షేత్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన గద్దర్ మాట్లాడుతూ సమాజంలో అందరికీ సమానత్వం కావాలని, అందుకు మనుషుల మధ్య ఉన్న కులాల అంతరాలు తొలగిపోవాలన్నారు. అందుకు విద్య ఒక్కటే సరైన మార్గమన్నారు. కార్ల్‌మార్క్స్ ఇచ్చిన జ్ఞానసిద్ధాంతం కూడా ఇదే చెబుతుందని తెలిపారు. తెలంగాణ నేడు దొరలు, భూస్వాముల చేతిలోకి వెళ్లిపోయిందన్నారు. ఫలితంగా 4 శాతంగా ఉన్న అగ్రవర్ణాలు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చుంటే, 93 శాతం ఉన్న వర్ణాల వారిని పల్లకిలో మోస్తున్నాయని తెలిపారు. అందుకు ఈ కులాల మధ్య ఉన్న అసమానతే కారణమన్నారు. వీటిపై పోరాడేందుకు, ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు టీ-మాస్ ఫోరం పోరాడుతుందని తెలిపారు. సమాజంలో కులాల మధ్య విభజన, వాటితో అగ్రవర్ణాలు సొమ్ము చేసుకుంటున్న విధానాన్ని గద్దర్ కళ్లకు కట్టినట్లు తన ఆటపాటల ద్వారా వివరించారు. ఆయన ఆలపించిన గేయాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

★ ప్రజాగాయని, టీమాస్ ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యురాలు విమలక్క మాట్లాడుతూ నాటి దొరల పాలన నేడు తెలంగాణలో పునర్జీవం పోసుకుందన్నారు. సమాజంలోని దోపిడీ, అహంకారం, పెత్తందారితనానికి వ్యతిరేకంగా టీమాస్ ఫోరం పోరాడుతుందన్నారు. ఖమ్మం జిల్లా రాజకీయ కేంద్ర బిందువని, జిల్లాకు రాజకీయంగా ప్రత్యేక చరిత్ర ఉందన్నారు. టీమాస్ ఉద్యమాన్ని జిల్లా ప్రజలు ఆదరించి ఉద్యమాల్లో కలిసి రావాలని కోరారు. రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం బహుళజాతి సంస్థలను ప్రోత్సహిస్తూ, వారికి వేలాది ఎకరాల భూములను కట్టబెడుతుందని విమర్శించారు. కొత్తగా రాష్ట్రం ఏర్పడినప్పటికీ ఈ నాయకులకు రాజకీయాలు కొత్తకాదని, అభివృద్ధి విషయంలో మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. ఉద్యమపార్టీ అని చెప్పుకొనే తెరాసకి వ్యతిరేకంగా రాష్ట్రంలో సాగుతున్న ఉద్యమాలను చూసి తట్టుకోలేక వాటిని అణచాలని కుట్రలు పన్నుతున్నారని అన్నారు. కేసీఆర్ నియంతృత్వ విధానాలను న్యాయస్థానాలు కూడా ప్రశ్నించాయని గుర్తు చేశారు. నాడు సీమాంధ్రులకు వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమం సాగిందని, నేడు మాత్రం వారితో చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నారన్నారు. రాష్ట్రంలో మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలని కోరారు. రాష్ట్రంలో సాగుతున్న దుర్మార్గ పాలనపై టీమాస్ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు జరుగుతాయని, వాటిలో ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

★ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, టీమాస్ ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో అభివృద్ధి జరగడమంటే జీడీపీ పెరగడం కాదని, ప్రజలు అభివృద్ధి సాధించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న 3.6 కోట్ల మంది ప్రజలు అభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సంపద పెరిగితే సరిపోదని అది రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ అందాలన్నారు. ప్రభుత్వ పథకాల్లో అట్టడుగు వర్గాల వారికి తొలిప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సీఎం కేసీఆర్ ఇంటింటికీ మంచినీళ్లు అందిస్తానంటున్నాడని, అది మంచిదేనని, ఆ మంచినీటి పంపులకు మీటర్లు అమర్చనని చెప్పగలరా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మతిభ్రమించి పూటకోమాట మాట్లాడుతున్నారని, జీఎస్టీపై ఇప్పటికే మూడుమాటలు మాట్లాడారన్నారు. టీమాస్ ఫోరం ఆషామాషీగా ఏర్పడిన సంఘం కాదని, అన్ని రకాల సమస్యలపై క్షేత్రస్థాయి నుంచి పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. సదస్సులో కమిటీ సభ్యులు ఆచార్య తిరుమలి, జాన్‌వెస్లీ, టీబీ రాజు ప్రసంగించారు. కార్యక్రమంలో సభ్యులు ఎం.సాయిబాబు, ఆశయ్య, శ్రీరాంనాయక్, కోక్యానాయక్, గణేష్‌నాయక్, నాగరాజు, ముక్తి భాస్కర్‌రావు, యర్రా శ్రీకాంత్, బీవీ రాఘవులు, కూరపాటి వెంకటేశ్వర్లు, ఆకుల గాంధీ, యాకూబ్‌పాషా, కుంచపు వెంకటేశ్వర్లు, వీరభద్రం, మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, దుగ్గి కృష్ణ, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై విజయ్‌కుమార్, పిట్టల వెంకటనర్సయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, నున్నా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వరరావు, బాణోత్ భద్రూనాయక్, మహ్మద్ అసద్, కేవీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకంగా కనిపించిన గద్దర్

ధోతి కట్టుకొని, గొంగడి భుజాన వేసుకొని సభలు, సమావేశాల్లో పాల్గొనే గద్దర్ బుధవారం టీమాస్ సభలో ప్రత్యేకంగా కనిపించారు. ప్యాంటు, షర్టు, టై కట్టుకొని తన ఆటపాటలతో తనదైన శైలిలో సభికులను ఉర్రూతలూగించారు.



ఖమ్మంలో టీ-మాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొన్న విమలక్క, తమ్మినేని తదితరులు



కళాకారుల ప్రదర్శన



హాజరైన అభిమానులు

తెరపై ఈనాడు

దుర్గా: ఫిదా
పూర్ణ: జయజానకినాయక
మహేశ్వరి: లై
విశ్వరూప: నక్షత్రం
పరమేశ్వరి: నేనేరాజు నేనేమంత్రి..

పాల్వంచలో..

వెంకటేశ్వర: జయ జానకి నాయక
వేణుగోపాల్: నేనే రాజు..నేనే మంత్రి
శాంతి: లై

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (కిలో 1కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం ధర	79
రిటైల్ ధర	93
చికెన్ విత్ స్కిన్	130
చికెన్ స్కిన్‌లెస్	153

నిండుకుండలా సింగభూపాలెం చెరువు

సుజాతనగర్, న్యూస్‌టుడే: సింగభూపాలెం చెరువు నిండుకుండలా కళకళలాడుతోంది. ఇటీవల కురుస్తోన్న ఓ మోస్తరు వర్షాలతో కుడి ఎడమ కాల్వల నుంచి నీరు వదులుతున్నా చెరువు నీటి మట్టం స్థిరంగా కనిపిస్తోంది. కుడి, ఎడమ కాల్వల నుంచి విడిచిపెడుతున్న నీటితో రైతులు సైతం వివిధ పంటల సాగులో నిమగ్నమయ్యారు. సింగభూపాలెం చెరువు కట్ట మీద నుంచి గురువారం కనిపించిన సుందర దృశ్యాలు 'న్యూస్‌టుడే' ఛాయాగ్రాహకంలో బందించింది. పచ్చని పంటపొలాలతో ప్రాంతం సుభిక్షంగా దర్శనమిస్తోంటే మరోపక్క ఆకాశపు నీలిరంగు పరచుకున్న చెరువు రూపు ఆహ్లాదానికి ఆలవాలంగా నిలుస్తోంది. చెరువు కట్ట వద్ద ఎటుచూసినా సుందర దృశ్యాలే కన్నులవిందు చేస్తున్నాయి.



కళకళలాడుతున్న సింగభూపాలెం చెరువు

'సీబీసీఎస్ విధానంపై విద్యార్థులకు అవగాహన అవసరం'

ఖమ్మంవిద్యావిభాగం, న్యూస్‌టుడే: డిగ్రీ విద్యార్థులకు సీబీసీఎస్ విధానంపై అవగాహన అవసరమని ఖమ్మం ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.యా.వీరభద్రయ్య అన్నారు. గురువారం కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఈ విధానంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విజ్ఞతతో ప్రభుత్వ కళాశాలను ఎంపిక చేసుకున్నందుకు విద్యార్థులను అభినందించారు. స్వయం ప్రతిపత్తి ఉన్న కళాశాలగా, అనేక ప్రత్యేకతలున్న నేపథ్యంలో ప్రస్తుత సీబీసీఎస్ విధానం ఎంతో కీలకమైనందున విద్యార్థులు అంతర్గత పరీక్షలతోపాటు, సెమిస్టర్ విధానం తదితర విషయాలపై అవగాహన ఏర్పాటు చేసుకోవాలని కోరారు. వైస్ ప్రిన్సిపల్ ఏఎల్ఎన్ శాస్త్రి మాట్లాడుతూ మార్కుల విధానం గురించి వివరించారు. ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్.సుజాత పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సెమిస్టర్‌లో అధ్యయనం చేయనున్న సబ్జెక్టులు, మార్కులు, గ్రేడింగ్ విధానం గురించి తెలిపారు. కార్యక్రమంలో ఆర్ట్స్ విభాగపు సమన్వయకర్త డాక్టర్ జకీరుల్లా, సహాయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జె.రమేష్, కామర్స్ అధ్యాపకులు మాధవి, బిందుశ్రీ, అర్థికశాస్త్ర అధ్యాపకురాలు ఇందిర తదితరులు పాల్గొన్నారు.

నగరానికి రానున్న 'లెజెండ్'

(మొదటిపేజీ తరువాయి) నిర్వహించనున్నారు. శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'పైసా వసూల్' ఆడియో ప్రారంభవేడుకకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణ ఈ వేడుకకు వేదిక కానుంది. బాలకృష్ణతోపాటు ఈ చిత్రంలోని కథానాయికలైన శ్రియ, కైరాదత్, దర్శకుడు పూరిజగన్నాథ్, నిర్మాత వి.ఆనంద్‌ప్రసాద్, సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్, ఇతర సాంకేతిక నిపుణులు రానున్నట్లు శ్రేయాస్ మీడియా ప్రతినిధులు శ్రీనివాస్ తెలిపారు. 17వ తేదీన సాయంత్రం ఆరుగంటలకు ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన వెల్లడించారు. బాలకృష్ణ నటించిన సినిమా ఆడియో వేడుక ఈ ప్రాంతంలో జరగడం ఇది రెండోసారి. పూర్వ ఖమ్మం జిల్లాలోని భద్రాచలంలో బాలయ్య నటించిన 'శ్రీరామరాజ్యం' ఆడియో వేడుక 2011 ఆగస్టు 15న జరిగింది. ఆరేళ్ల తర్వాత మళ్లీ ఆగస్టులోనే ఆయన నటించిన చిత్రం ఆడియో వేడుక ఖమ్మం నగరంలో నిర్వహించనుండడంతో బాలయ్య అభిమానులు, తెదేపా నాయకులు, కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి.

భద్రాద్రి రామాలయం వేళలు



ఉదయం 4.30 గంటలకు ఆలయం తలుపులు తెరచి సుప్రభాతం నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆరాధన, సేవాకాలం, నివేదన ఉంటుంది. 7 గంటల నుంచి దర్శనాలు ఉంటాయి. ఉదయం 9 గంటలకు నిత్య కళ్యాణం ప్రారంభం. మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు తలుపులు మూస్తారు. రాత్రి 9 గంటల వరకు దర్శనాలు ఉంటాయని ఈవో ప్రభాకర శ్రీనివాస్ తెలిపారు.

అభిషేకాలు

ప్రతీరోజు(ఆదివారం మినహా) భద్రుడి మండపంలో స్వామివారి పాదాలకు అభిషేకం ఉంటుంది. ఇది ఉదయం 7 నుంచి 8.30 వరకు జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ ఆదివారం మూలవరులకు అభిషేకం జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.1100. ప్రతీ శుక్రవారం లక్ష్మీతాయారు అమ్మవారి సన్నిధిలో ఉదయం 8.30 నుంచి 9 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ మంగళవారం ఆంజనేయస్వామి వారికి అభిషేకం ఉంటుంది. ప్రతీ శనివారం నరసింహస్వామివారి ఆలయంలో ఉదయం 9 నుంచి 10 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100.

శాశ్వత సేవలు (పదేళ్లకు పరిమితం)

శ్రీరామ నవమి మినహా దాత కోరిన రోజు స్వామివారి కల్యాణం చేపించవచ్చు. ఇలా ఏడాదికి ఒక రోజు అవకాశం ఉంటుంది. ఇందుకు రూ.10 వేలు చెల్లించాలి. నలుగురికి అన్నదానం చేయదలిస్తే రూ.1116 చెల్లించాలి. శాశ్వత పట్టాభిషేకం చేయించదలిస్తే ఏడాదిలో ఒక సారి పుష్యమి నక్షత్రం రోజున ఈ అవకాశం వర్తిస్తుంది. ఇందుకు రూ.2500 చెల్లించాలి. శాశ్వత వాహన సేవకు రూ.10 వేలు చెల్లించాలి.


భద్రాచలం, న్యూస్‌టుడే

రేపటి పౌరులు.. జరభద్రం

(మొదటిపేజీ తరువాయి) వివిధ వ్యాధులకు గురయ్యే వారిని, మానసిక రుగ్మతలతో బాధపడుతున్న బాలలను గుర్తించి వారికి పూర్తిస్థాయిలో వైద్యం అందజేయాలి.

ఇదీ లెక్క..

2016 జనవరిలోనే రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం ప్రారంభమైంది. వాహనాలు ఆలస్యంగా రావటంతో అవిభాజ్య ఖమ్మం జిల్లాలో గత ఏడాది జులై నుంచి సంచార ఆరోగ్య బృంద సేవలు అందుబాటులోకి వచ్చాయి. నాటి నుంచి నేటి వరకు 1,49,559 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఇందులో బాలికలు 79,662, బాలురు 69,897 మంది ఉన్నారు. వీరిందరికి 30 రకాల ఆరోగ్య పరీక్షలు చేశారు. 16,025 మందిని సమీపంలోని ఏరియా, పీహెచ్‌సీకి రిఫర్ చేశారు. మెరుగైన వైద్య సేవలు అవసరమని ఆర్‌బీఎస్‌కే బృందాలు గుర్తించాయి. ప్రతి పాఠశాల, వసతి గృహంలోనూ దంత, చర్మ సంబంధ వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు ఎక్కువగా ఉంటున్నారు. ప్రస్తుతం ఈ వ్యాధులకుతోడు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్న వారుంటున్నారు. దగ్గు, జలుబు, వాంతులు, విరేచనాలు, విషజ్వరాల బారిన పడే వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉంటుంది. పోషకాహారలోపంతో సివియర్ అక్యూట్ మాల్‌న్యూట్రిషియన్(ఎస్.ఎ.ఎం), రక్తహీనతకు గురయ్యేవారు, విటమిన్ 'ఎ' లోపంతోనూ బాధపడుతున్న వారు కూడా లేకపోలేదు. చెవి సంబంధిత వ్యాధులు, దృష్టిలోపం, శరీర ఎదుగుదల లోపం, గుండె సంబంధ వ్యాధులతో ఉన్న వారిని కూడా గుర్తిస్తున్నారు. మధ్యాహ్న భోజనం పాఠశాలలో పెట్టడంతో కొంత మేరకు పౌష్టికాహారం పొందుతున్నారని సంచార ఆరోగ్య బృంద సభ్యుడు సుందర్ తెలిపారు. 40 శాతం మంది పిల్లలు ఇంటి దగ్గర ఏమీ తినకుండా పాఠశాలకు వస్తుండటంతో త్వరగా అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని చెప్పారు.



పటిష్ఠంగా వైద్య బృందాలు

ఉభయ జిల్లాల్లో పటిష్ఠంగా వైద్య బృందాలు పని చేస్తున్నాయి. ప్రతి జిల్లాకు 12 సంచార వైద్య బృంద వాహనాలు ఉన్నాయి. ఒక్కో వాహనానికి ఇద్దరు వైద్యులు, ఒక ఫార్మాసిస్ట్, ఒక ఏఎన్ఎం పని చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను శని, ఆదివారం మినహాయించి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసేందుకు బృందాలు వెళ్తున్నాయి.

భద్రాద్రి కొత్తగూడెంలో..

జిల్లాలో 1,549 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు, 203 అంగన్‌వాడీ కేంద్రాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. అవిభాజ్య జిల్లా ఉండగా ఖమ్మంలో డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్ వెన్షన్ సెంటర్ (డీఈఐసీ) ఉంది. తాజాగా కొత్తగూడెం జిల్లాకు కూడా డీఈఐసీ ఏర్పాటుకు అనుమతించారు. దీంతో ఖమ్మం వెళ్లాల్సిన వ్యయ ప్రయాస తప్పినట్లయింది. వైద్య ఆరోగ్య క్లస్టర్ వారీగా ఆర్‌బీఎస్‌కే బృందాలు సంచరించేవి. క్లస్టర్ రద్దుతో జిల్లాలోని 23 మండలాల వారీగా సంచార వాహన వైద్య బృందాలు సేవలు అందించనున్నాయి.

తల్లిదండ్రులు శ్రద్ధ పెట్టాలి

డాక్టర్ వినోద్, ఆర్‌బీఎస్‌కే సమన్వయకర్త

ఎదిగే వయసు పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి. మా బృందాలు గుర్తించి సూచనలు చేసిన పిల్లలపై వారి తల్లిదండ్రులు క్రమం తప్పకుండా వైద్య సేవలను పొందాలి. చదువుకునేటప్పుడు కంటిచూపు మందగించకుండా మంచి ఆహారం అందించాలి. ఆర్‌బీఎస్‌కే బృందాల ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు జరుపుతున్నాం. అనంతరం వారిని సమీపంలోని పీహెచ్‌సీ, ఏరియా, జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేస్తాం. ఆ తర్వాత కూడా మెరుగైన వైద్యం అవసరమైతే జిల్లా కేంద్రంలోని డీఈఐసీకి తీసుకెళ్తాం. వారి సిఫారసు మేరకు వరంగల్, హైదరాబాద్ తీసుకెళ్లేందుకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తాం.



జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేసే లక్ష్మీనగరం ఆశ్రమ బాలికల పాఠశాల

ఆశ్రమ పాఠశాలలకు మహర్దశ

జూనియర్ కళాశాలలుగా మార్చేందుకు ప్రతిపాదనలు

జిల్లాలో నాలుగు పాఠశాలల ఎంపిక



భోజనాలకు అనుకూలంగా ఉన్న డైనింగ్ హాల్

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే

గిరిజన విద్యాభివృద్ధికి ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేస్తోంది. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం మరింత చేయూత ఇచ్చే ఉద్దేశంతో అధికంగా నిధులు కేటాయించి సదుపాయాలు కల్పిస్తోంది. ఇందులో భాగంగా జిల్లాలోని దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం బాలికల ఆశ్రమ పాఠశాల, ఇల్లెందు మండలంలోని రొంపేడు బాలికల ఆశ్రమ పాఠశాల, దమ్మపేట మండలంలోని పారికాలగండి బాలుర ఆశ్రమ పాఠశాల, బూర్గంపాడు మండలంలోని ఉప్పుసాక బాలుర ఆశ్రమ పాఠశాలను ఎంపిక చేశారు. గురుకులాలకు దీటుగా ఆశ్రమ జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడానికి గిరిజన సంక్షేమశాఖ అధికారులు ఇటీవల ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

ఈ ఏడాది నుంచే ప్రారంభం

గిరిజన విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా ఈ ఏడాది నుంచే లక్ష్మీనగరం, రొంపేడు, పారికాలగండి, ఉప్పుసాక ఆశ్రమ పాఠశాలలను ఆశ్రమ జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడానికి ఐటీడీఏ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఈనాలుగు ఆశ్రమ పాఠశాలలు ఆశ్రమ జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడానికి అనుకూలంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ పాఠశాలల్లో గురుకులాలకు దీటుగా గిరిజన విద్యార్థులకు కావాల్సిన అన్నిరకాల సదుపాయాలు ఉన్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు విద్య అందించాలనే కృత నిశ్చయంతో ఉండటంతో రాష్ట్రంలో అనేక జిల్లాల్లో గురుకులాలను ఏర్పాటు చేస్తోంది.

సౌకర్యాలకు కొదవ లేదు

ఈ ఆశ్రమ పాఠశాలల్లో ఆహ్లాదపరిచే వివిధ రకాల రంగుల మొక్కలు, చెట్లతో నిండిన గార్డెనింగ్‌లు, కంప్యూటర్ విద్య, సైన్స్ ప్రయోగశాలలు, విశాలమైన క్రీడా మైదానాలు, డిజిటల్ తరగతుల ద్వారా విద్యా బోధన, ఇన్వర్టర్లు, జనరేటర్లు, సోలార్ సిస్టం ఇన్వర్టర్లు ఆర్వో ప్లాంట్‌లు, వంటషెడ్లు, మరుగుదొడ్లు వంటి అనేక సదుపాయాలు మెండుగా ఉన్నాయి. 10వ తరగతి ఉత్తీర్ణత శాతం కూడా బాగుండటం, అనేకమంది నిరుపేద గిరిజన విద్యార్థులు జాతీయస్థాయి క్రీడల పోటీలకు ఎంపికై బహుమతులు పొందడం వంటి అనేక విషయాలను గిరిజన సంక్షేమశాఖ అధికారులు పరిగణలోకి తీసుకున్నారు. ఇటీవల గిరిజన సంక్షేమశాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి జిల్లాలో పర్యటించి ఆశ్రమ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలను పరిశీలించి వాటి స్థితిగతులపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. లక్ష్మీనగరం బాలికల ఆశ్రమ పాఠశాలలో అమలు జరుగుతున్న మెనూ పట్ల సంతృప్తి వ్యక్తం చేసి గిరిజన బాలికలతో ఆయన సహపంక్తి భోజనం చేశారు. నాలుగు ఆశ్రమ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులు చక్కటి విద్యా బోధన చేయడంతో విద్యార్థులు క్రమ శిక్షణతో మెలుగుతూ చదువులో రాణిస్తున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా ఆశ్రమ పాఠశాలల్లో 10 తరగతి పూర్తి చేసిన కొంతమంది విద్యార్థులు కొన్ని అనివార్య కారణాల వల్ల మధ్యలోనే చదువు నిలిపివేస్తున్నారు. ఇటువంటి డ్రాపవుట్స్‌ను తగ్గించడానికి ఆశ్రమ పాఠశాలలను ఆశ్రమ జూనియర్ కళాశాలలుగా మార్పు చేయడానికి ఉన్నతాధికారులు తగు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాలతోపాటు, విదేశీయులు భద్రాచలం మన్యం ప్రాంతంలో పర్యటనలు జరిపినప్పుడు ఈ నాలుగు పాఠశాలలకు ఉన్న ప్రాధాన్యాన్ని బట్టి వీటిని సందర్శిస్తుంటారు. శిక్షణ ఐఏఎస్‌లు సైతం వారి శిక్షణలో భాగంగా ఈ పాఠశాలలను సందర్శించి తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తారు. నాలుగు ఆశ్రమ పాఠశాలలను ఆశ్రమ జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడానికి ఉన్న అర్హతల గురించి సంబంధిత ప్రధానోపాధ్యాయులు సైతం తమ నివేదికలను గిరిజన సంక్షేమశాఖ అధికారులకు నివేదించారు. నివేదికలను గిరిజన సంక్షేమశాఖ ఉన్నతాధికారులు పరిశీలించి అధ్యాపకుల నియామకం, బోధనేతర సిబ్బంది నియామకం వంటి విషయాలపై కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. రేపోమాపో నాలుగు ఆశ్రమ పాఠశాలలను ఆశ్రమ జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయడానికి గిరిజన సంక్షేమశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

గురుకులాలపై విద్యార్థుల ఆసక్తి

గురుకులాల పట్ల విద్యార్థులు అమితమైన ఆసక్తిని కనబరుస్తున్నారు. గురుకులాల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. ప్రభుత్వం ముందు చూపుతో ప్రతీ జిల్లాలో గురుకులాలలో వెయిటింగ్ జాబితాలో ఉన్న విద్యార్థులకు ఆశ్రమ పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసిన ఆశ్రమ జూనియర్ కళాశాలల్లో సీటు కేటాయించే అవకాశం ఉంది. ఇలా చేయడం వల్ల విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోయే పరిస్థితి రాదు.

★ ప్రస్తుతం జిల్లాల్లో ఆశ్రమ జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసిన లక్ష్మీనగరం, రొంపేడు, పారికాలగండి, ఉప్పుసాక ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు ఉన్నాయి. రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన విశాలమైన భవనాలు ఉన్నాయి. దాదాపు ప్రతీ ఆశ్రమ పాఠశాలలో సుమారు 700 మంది గిరిజన విద్యార్థులు జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చి తమ చదువులను కొనసాగిస్తున్నారు.



పచ్చని మొక్కలు, చెట్లతో కళకళలాడే గార్డెనింగ్

ప్రతిపాదనలు పంపాం..

రామ్మూర్తి, ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్

నాలుగు ఆశ్రమ పాఠశాలలను ఆశ్రమ జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసే విషయంపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాము. కొద్దిరోజుల్లో ప్రభుత్వం నుంచి అధికారికంగా ఉత్తర్వులు వెలువడుతాయి. ఈ ఏడాది నుంచే జూనియర్ కళాశాల తరగతులను ప్రారంభిస్తాము. గిరిజన విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించడానికి ఈ ఆశ్రమ కళాశాలలు ఉపయోగపడతాయి.



ఘనంగా సీతారాముల కల్యాణం

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. మూలవిరాట్‌కు అర్చకులు భక్తిశ్రద్ధలతో సుప్రభాతం పలికి ఆరాధన చేసి నామార్చనలు నిర్వహించారు. క్షేత్ర విశిష్టత ఆకట్టుకుంది. వైష్ణవ సంప్రదాయం ప్రకారం విష్వక్సేన పూజ నిర్వహించి పుణ్యాహ వాచనం నిర్వహించి కన్యాదానం చేశారు. కంకణధారణ జరిపి ప్రవరను పఠించి సీతమ్మకు యోక్త్రధారణ చేసి రామయ్యకు యజ్ఞోపవీత ధారణ నిర్వహించారు. మాంగళ్యధారణ కడు రమణీయంగా నిర్వహించి తలంబ్రాల వేడుకను వైభవంగా జరిపారు. దర్బారు సేవ మంత్రముగ్ధులను చేసింది. నేడు శ్రావణమాసంలోని మూడో శుక్రవారం సందర్భంగా సామూహిక లక్ష్మీ అష్టోత్తర శతనామార్చన పూజలు జరుగుతాయని ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు తెలిపారు. 18న శ్రావణమాసంలోని ఆఖరి శుక్రవారం సందర్భంగా లక్ష కుంకుమార్చనలు ఉంటాయన్నారు. పుష్పాంజలి సేవ జరగనుంది. విశేష భోగ నివేదన ఉంటుంది.

పండగలన్నీ ప్రకృతితో ముడిపడి ఉన్నవే: జేసీ

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: దేశంలోని పండుగలన్నీ ప్రకృతితో సంబంధం కలిగి ఉన్నాయని సంయుక్త కలెక్టర్ రాంకిషన్ అన్నారు. సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో 'మట్టి వినాయక విగ్రహాలపై' వర్క్‌షాపును నిర్వహించారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రకృతిలో మార్పులకు అనుగుణంగా పండుగలు జరుపుకొంటున్న విషయాన్ని మనం గ్రహించాలన్నారు. రసాయనాలతో అనర్థాలను తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని వినాయక చవితి పండుగలో రసాయన పదార్థాలతో తయారుచేసిన విగ్రహాలను వాడవద్దని సూచించారు. డీఈవో హయగ్రీవాచార్య మాట్లాడుతూ ప్రకృతిపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని, భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించడం బాధ్యతగా గుర్తించాలన్నారు. ప్రతి పాఠశాలలో గ్రీన్‌కోర్ కార్ప్స్ పనిచేస్తున్నాయన్నారు. టీజీసీ రాష్ట్ర పరిశీలకుడు బోస్ కే విద్యాసాగర్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. పర్యావరణాన్ని రక్షించే బాధ్యత ప్రతిఒక్కరికీ ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మట్టి విగ్రహాలను తయారుచేసే పద్ధతిపై వర్క్‌షాపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ శైలజా ఝాన్సీ మాట్లాడుతూ రసాయనాలు ముఖ్యంగా ఆరోగ్యానికి చేటు అయినందున మంచినీటి చెరువుల్లో రసాయన విగ్రహాలను నిమజ్జనం చేయడం ద్వారా ప్రజారోగ్యానికి చేటుకలిగించే వారవుతామన్నారు. జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు, ఎన్‌సీఎస్‌సీ సమన్వయకర్త సంపత్‌కుమార్, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. సదస్సుకు ముందుగా పట్టణంలో విద్యార్థులు, అధికారులు, బోధనాసిబ్బంది అవగాహనా ప్రదర్శన నిర్వహించారు.



ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

మధుపై కేసులను ఎత్తివేయాలి: గుమ్మడి నర్సయ్య

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: న్యూడెమోక్రసీ రీజినల్ కమిటీ కార్యదర్శి ఆవునూరి మధుపై విధించిన రాజద్రోహం, ఉపా కేసులను ఎత్తేయాలని ఇల్లెందు మాజీ శాసనసభ్యుడు గుమ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు న్యూడెమోక్రసీ పట్టణంలో గురువారం ప్రదర్శనను నిర్వహించి సమావేశాన్ని ఏర్పాటుచేసింది. ఉమర్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చిన మధును, మరో ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు అక్రమంగా కేసులను బనాయించారని ఆరోపించారు. తెలంగాణ పోరాటంలో ప్రధానపాత్ర పోషించిన మధును తెలంగాణ ప్రభుత్వం రాజద్రోహిగా ముద్రవేయడం అమానుషమన్నారు. ఉద్యమక్రమంలో న్యూడెమోక్రసీ కేసీఆర్‌కు తెలిపిన మద్దతును వివరించారు. నాయకులు జె.సీతారామయ్య, అరుణ, మాచర్ల సత్యం, కందగట్ల సురేందర్, గోపాలరావు, ఎన్.సంజీవ్, సతీష్, గౌని నాగేశ్వరరావు, గణితి కోటేశ్వరరావు, వెంకట్రావు, చంద్రశేఖర్, భద్రమ్మ, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గుమ్మడి నర్సయ్య

విద్యుత్తు సిబ్బందికి గుర్తింపు కార్డులు

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో ఎన్పీడీసీఎల్‌లో పనిచేస్తున్న విద్యుత్తు సిబ్బందికి గుర్తింపు కార్డుల పంపిణీ చేస్తున్నట్లు ఎస్‌ఈ రమేశ్ తెలిపారు. సెప్టెంబరు 8వ తేదీన గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఓటు వేసేందుకు 783 మంది అర్హులైన ఉద్యోగులు ఉన్నారు. వీరందరికీ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు గురువారం ఎస్‌ఈ తెలిపారు.

నేడు పాతకొత్తగూడెం పాఠశాలకు శాంతాసిన్హా

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: రామన్ మెగసెసే అవార్డు గ్రహీత, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం అంతర్జాతీయస్థాయిలో కృషిచేస్తున్న శాంతాసిన్హా శుక్రవారం ఉదయం పాతకొత్తగూడెం ఆంగ్ల మాధ్యమం పాఠశాలకు వస్తున్నట్లు కొత్తగూడెం శాసనసభ్యుడు జలగం వెంకటరావు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన చేస్తూ ఉదయం 10గంటల సమయంలో పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థులతో ముచ్చటిస్తారని వివరించారు.

రేపు జడ్పీ సర్వసభ్య సమావేశం

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: ఖమ్మం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఖమ్మంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగుతుందని జడ్పీ సీఈఓ మారుపాక నాగేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల్లోని జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సంబంధిత శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు. జడ్పీ అధ్యక్షురాలు గడిపల్లి కవిత అధ్యక్షతన జడ్పీ సర్వసభ్య సమావేశం జరుగుతుందని, జిల్లా పరిషత్ పరిధిలోని వ్యవసాయం, విద్య, వైద్యం, ఉపాధి హామీ పథకం అంశాలను చర్చించేందుకు ఎజెండాలో చేర్చినట్లు పేర్కొన్నారు.

ధర్మారంలో వివాహిత బలవన్మరణం

వాజేడు, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. పేరూరు ఎస్సై శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మారం గ్రామానికి చెందిన తోట చిలకమ్మ(40), సత్యం దంపతులు ఇద్దరు కూతుళ్లకు వివాహం చేశారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులతో మృతురాలు మద్యానికి బానిసైంది. అవసరానికి భర్త డబ్బులు ఇవ్వలేదనే కోపంతో బుధవారం సాయంత్రం మద్యం మత్తులో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. కుమార్తె నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, శవ పంచానామా అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై శివప్రాసద్ తెలిపారు.



చిలకమ్మ మృతదేహం

16న మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక



ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొంటున్న అధికారి వీరభద్రం

వాజేడు, న్యూస్‌టుడే: వాజేడు మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవికి ఈనెల 16న ఎన్నిక నిర్వహించనున్నట్లు ప్రిసైడింగ్ అధికారిగా నియమించబడిన వ్యవసాయాధికారి వీరభద్రం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవికి బత్తుల సాయిదేవి రాజీనామా చేసిన నేపథ్యంలో ఎన్నిక అనివార్యమైనట్లు తెలిపారు. చేతులెత్తే పద్ధతి ద్వారా మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవికి 16న ఎన్నిక నిర్వహించన్నుట్లు తెలిపారు. ఎన్నిక అనివార్య పరిస్థితుల కారణంగా వాయిదా పడినట్లయితే మరుసటిరోజు ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో సహాయ ప్రిసైడింగ్ అధికారులు తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

కూరగాయల ధరలు

భద్రాచలం: ఉల్లిపాయలు 15, టమాట 60, అల్లం 60, బెండకాయలు 40, దొండకాయలు 30, పచ్చి మిరప 80, బంగాళదుంపలు 20, వంకాయలు 40, క్యారెట్ 80, క్యాబేజీ 30, మునగకాయ మూడు 10, చింతపండు 100, చేమదుంపలు 40, ఆనప 15, కాకర 40.

సినిమాలు: ఏషియన్ ఉదయభాస్కర్- **ఫిదా**
విజయభాస్కర్- **నక్షత్రం**
గోపాలకృష్ణ- **జయ జానకి నాయక**

'చలో దిల్లీ' కరపత్రం విడుదల

మోరంపల్లిబంజర (బూర్గంపాడు), న్యూస్‌టుడే: దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఈనెల 23న నిర్వహించనున్న 'దళితుల మహాధర్నా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు కోరారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం మోరంపల్లిబంజరలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి పి.రమేశ్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారావు, నాగరాజు, చింటు పాల్గొన్నారు.

అపర సంజీవనికి అనారోగ్యం

- రెండు మండలాల్లో నిలిచిన 108 సేవలు
- చోద్యం చూస్తున్న వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగం



మరమ్మతులతో వరంగల్ షెడ్డుకు తరలిన 108 వాహనం ఇదే

108 ఈ పేరు వినగానే ఆపద్బాంధువుడు ఉన్నాడులే అని ప్రతీ ఒక్కరూ నిబ్బరంగా ఉంటారు. వాహనం వస్తే ఫర్వాలేదు.. ప్రాణాలతో బతికి బయటపడవచ్చునన్న దీమా రోగుల్లో కనిపిస్తుంది. అందుకే ఈ వాహనానికి అపర సంజీవనిగా పిలుస్తుంటారు. ప్రస్తుతం మన్యంలో ఈ సేవలకు అనారోగ్యం చేసింది. చిన్నపాటి సమస్యతో పక్షం రోజులుగా రెండు మండలాల్లో సేవలు గ్రహణం పట్టింది. ప్రాణాపాయం ఏ ఉపద్రవం రూపంలో ముంచుకొస్తుందో అనే భయాందోళన గ్రామీణంలో నెలకొంది. ప్రజారోగ్యానికి భరోసా ఇవ్వాల్సిన వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగం, మెరుగైన సేవలు పల్లె ప్రజలకు అందేలా చూడాల్సిన ప్రజాప్రతినిధులూ ఎవరూ పట్టనట్లు ఉండటం విమర్శలకు దారి తీస్తోంది. ఏజెన్సీలో నిలిచిన 108 సేవల దయనీయ స్థితిపై కథనం..

వెంకటాపురం, న్యూస్‌టుడే:

గర్భిణులు, క్షతగాత్రులు, అనారోగ్య బాధితులను సకాలంలో వైద్యసేవలు అందించాలనే సదాశయంతో ఏర్పాటు చేసి 108 వాహనాల నిర్వాహణ గాడితప్పింది. వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల అజమాయిషీ లోపమో, నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ప్రైవేటు సంస్థ నిర్లక్ష్యమో కానీ.. మన్యంలో సేవలకు భరోసా కరవైంది. మారుమూలన ఉన్న వెంకటాపురం, వాజేడు మండలాలకు ఉపయుక్తంగా ఉంటుందనే ఉద్దేశంతో వెంకటాపురం కేంద్రంగా సేవలను ఏళ్లుగా కొనసాగిస్తున్నారు. పేరూరు, వాజేడు, ఎదిర పీహెచ్‌సీ, వెంకటాపురం సివిల్ ఆసుపత్రుల విస్తీర్ణంలోని 18 గ్రామ పంచాయతీ పరిధిలోని వందకు పైగా గ్రామాల్లో సుమారు 60 వేల మంది జనాభాకు ఈ వాహనం ప్రతీ నెల సేవలందించేలా లక్ష్యాన్ని నిర్ధారించారు. అటవీ గ్రామాలతో పాటు రహదారి చెంతనే ఉన్న పల్లెల్లో నుంచి ఎవరు సమాచారం ఇచ్చినా ఆ ప్రాంతానికి చేరుకోవడం, బాధితులను సమీపంలోని ఆసుపత్రికి చేర్చడం, అత్యవసరమైతే మెరుగైన సేవలకు పట్టణ ప్రాంతానికి తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఇందుకు వాహనంలో విధులు నిర్వహించేందుకు డ్రైవర్లు, ఈఎంటీలను ఐదుగురిని ఏర్పాటు చేసి రూ.వేలల్లోనే ఇంధనం, వేతనాల రూపంలో ఖర్చు చేస్తున్నారు.

పెద్ద మనసుతోనే 'చిన్న సమస్య'కు మోక్షం


వెంకటాపురం, వాజేడు మండలాల్లో గత నెల 28 తేదీ నుంచి వాహన సేవలు నిలిచాయి. వాహనం తిప్పేందుకు విధించిన నిర్దిష్టమైన కి.మీ పరిధి తిరగడం, టైర్లు సైతం ఛిద్రమై ఊచలు, తీగల్లా బయటకు రావడంతో నిర్వాహణ సంస్థ ఆదేశాలతో 108 వాహన మరమ్మతులకు వరంగల్ షెడ్డుకు తరలించారు. పక్షం రోజులు కావస్తున్నా సేవలను పునరుద్ధరించడంలో అధికారులు శ్రద్ధ చూపడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వాహన నాలుగు టైర్లను మార్పిడి చేస్తే మళ్లీ పల్లెల్లో సేవలు అందే అవకాశం ఉన్నా వైద్య ఆరోగ్యశాఖ, నిర్వహణ సంస్థ ఎందుకు కాలాతీతం చేస్తోందనే ప్రశ్నలు విపిపిస్తున్నాయి. ఇటీవల ఇదే సమస్యతో ఏటూరునాగారం వాహనం మరమ్మతులతో షెడ్డుకు తరలిస్తే కేవలం వారం వ్యవధిలోనే బాగు చేసిన యంత్రాంగం ఈ వాహనం పట్ల వివక్ష చూపడం ఏమిటనేది అంతుచిక్కని ప్రశ్న. ఇదిలా ఉంటే వెంకటాపురం కేంద్రంగా ఉన్న వాహనానికి గతంలో ఆసుపత్రిలోని ఓ గదిలో వసతి ఉండేది. భవనం మరమ్మతుల పేరుతో నిలువ నీడను ఆరుబయటికి పంపారు. వసతి లేక ప్రైవేటు వ్యక్తులు ఆశ్రయిస్తే ఇక్కడి రైతులారీ ట్రాన్స్‌పోర్టుకు సంబంధించిన కార్యాలయం ఓ గదిలో వసతి ఇచ్చారు. ఆ సమయంలోనే వైద్యశాఖ తీరుపై నిర్వాహకులు కాస్తా అయిష్టతను వ్యక్తం చేసి ఈ వాహనాన్ని మరో ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది. ఆ కోణంలోనే త్వరితగతిన మరమ్మతులు చేయడం లేదా? మరేమైనా కారణం ఉందా? అనేది ప్రశ్నార్థకం.

గుణపాఠాలు నేర్వరా..?

అత్యవసర వాహన సేవలు అందుబాటులో లేక పోవడంతో గత ఏడాది వాజేడు మండలానికి చెందిన ముగ్గురు బాధితులు నిండు ప్రాణాలను కోల్పోయారు. ఈ విషయంలో బాధిత కుటుంబాలు వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై మండిపడ్డారు. ప్రభుత్వ వాహనం అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు వాహనాలపై ఆధారపడి జెబులు గుల్ల చేసుకున్న సంఘటనలు లేకపోలేదు. వారం కిందట వెంకటాపురం మండలం విజయపూరికాలనీకి చెందిన వెంకటేశ్వర్లును పాము కాటు వేసింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఇతడిని కుటుంబ సభ్యులు ఎదిర పీహెచ్‌సీకి తరలిస్తే అత్యవసరంగా భద్రాచలం తీసుకెల్లాలని సూచించారు. 108 వాహనం అందుబాటులో లేకపోవడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లకు చెందిన వాహనాన్ని తెప్పించి పంపాల్సిన పరిస్థితి. సకాలంలో ఆసుపత్రికి చేర్చకపోతే ప్రాణాలు దక్కేవి కావని బాధితుని బంధువులు పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గుణపాఠాలు నేర్వడం లేదు. ప్రజల ప్రాణాలు కోల్పోయాక దర్యాప్తుల పేరుతో హడావుడి చేయడం మిన్నకుండిపోవడం పరిపాటిగా మారింది. అసలే తరుణ వ్యాధుల సమయం కావడంతో అత్యవసర సేవలు అందుబాటులోకి వచ్చేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని మన్యం వాసులు కోరుతున్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన అవసరం


భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రజలకు మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రభుత్వం అందించే పథకాలు తెలియకపోవడం, అవగాహన లేకపోవడం వల్లనే నిర్మాణాలు చేపట్టడం లేదని సర్పంచి భూక్యాశ్వేత అన్నారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛభారత్‌లో భాగంగా పట్టణంలో మరుగుదొడ్లు నిర్మించేందుకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు అధికారులు చర్చిస్తూ పట్టణంలో మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకంపై వారికి పూర్తి అవగాహన పరిస్తే పట్టణంలో వంద శాతం మరుగుదొడ్లను నిర్మించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో మొత్తం 1574 మరుగుదొడ్లుకు అనుమతులు వచ్చాయని, వీటిలో 484 మరుగుదొడ్లు పూర్తయ్యయ్యాని, 54 మరుగుదొడ్లు వివిధ స్థాయిలలో ఉన్నాయని తెలిపారు. 90 దరఖాస్తులు మరుగుదొడ్ల కోసం ఉన్నాయని అన్నారు. ఇంక పట్టణంలో సుమారు 1000 మరుగుదొడ్లు లేని వారికి నిర్మించడానికి అవకాశం ఉందని అన్నారు. లేని వారు ఎంపీడీవో కార్యాలయం, పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో సర్పంచి శ్వేత, ఎంపీడీవో రమాదేవి, ఎంపీపీ శాంతమ్మ, ఎంఈవో జయరావ్, ఈవో శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రమాదేవి

సాయిమందిరంలో పోలవరం ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ పూజలు

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: జూనియర్ కళాశాల సెంటర్లోని సాయి మందిరంలో గురువారం శ్రావణ మాసం సందర్భంగా బాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షుడు మాగంటి సూర్యం తెలిపారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టరు భానుప్రకాశ్ పూజల్లో పాల్గొన్నట్లు తెలిపారు. పూజలలో పాల్గొన్న కలెక్టరును శాలువాతో సన్మానించి మర్యాదలు చేసినట్లు సూర్యం తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో 400 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు తెలిపారు.



పోలవరం ప్రాజెక్టు కలెక్టరును సన్మానిస్తున్న దృశ్యం

వెంకటేశ్వరుని కల్యాణాన్ని వేడుకగా నిర్వహిద్దాం

చర్ల, న్యూస్‌టుడే: ఈనెల 14న జరగనున్న వెంకటేశ్వరుని కల్యాణం కన్నుల పండువగా నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. స్వామివారి కల్యాణానికి సంబంధించిన గోడప్రతులు, కరపత్రాలు, బ్యానర్లను ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవో ఆదిత్యలు గురువారం ఇక్కడ ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నల్లపు దుర్గా ప్రసాద్, జవ్వాది రవి కుమార్, ఎడారి భూపతి, నీలి ప్రసాద్, పున్నం రామకృష్ణ, ఆంజనేయులు, చింతా నాగుబాబు మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో జరగనున్న స్వామి వారి కల్యాణం గురించి విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామగా మాన ప్రచారం నిర్వహించి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. స్వామివారి శోభాయాత్రను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీను వేస్తున్నామని తెలిపారు. తిరుపతిలో జరిగే నిత్య కల్యాణాన్ని చర్లలో వీక్షించే భాగ్యం కల్గుతున్నందున భక్తులు అత్యధిక సంఖ్యలో స్వామివారి తరలి రావాలని కోరారు. గ్రంథాలయం ఆవరణలో జరుగనున్న కల్యాణాన్ని వీక్షించే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. వికాస తరంగిణి బాధ్యులు గుంజి పురుషోత్తం, సుంకరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవో ఆదిత్య

భద్రాచలం

ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఆహ్వానం

చర్ల, న్యూస్‌టుడే: మండలంలోని ఉన్నత చదువులు చదువుకునే పేద విద్యార్థులతో పాటు వృత్తి విద్యా కోర్సుల్లో ప్రతిభ చాటుతున్న పేద విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రతిస్పందన ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు గురువారం ఇక్కడ కోరారు. వచ్చే నెల 12వ తేదీ వరకు తమ దరఖాస్తులను సంస్థ బాధ్యులు నీలి ప్రసాద్‌కు అందజేయాలని సభ్యులు కోరారు.

నులిపురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ



దుమ్ముగూడెం: మాత్రలు వేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సింగరాజు



చర్ల: మింగిస్తున్న సర్పంచి జ్యోతిర్మయి, చిత్రంలో ఎంపీపీ రామయ్య

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని లక్ష్మీనగరం బాలికల ఆశ్రమ పాఠశాల, సీఎస్ఐ ప్రాథమిక పాఠశాల, పర్ణశాల, నర్సాపురం ఉన్నత పాఠశాలలను గురువారం డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ కె.సింగరాజు సందర్శించారు. నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బాలికలకు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. కొంత మంది విద్యార్థులకు దగ్గరుండి ట్యాబ్లెట్స్‌ను మింగించారు. అనంతరం డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. 19 సంవత్సరాల లోపు విద్యార్థులు పోషకాహార లోపం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, నులిపురుగుల కారణంగా రక్తహీనత ఏర్పడి చురుకుదనం తగ్గిపోతుందని అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది బన్సీలాల్,దుర్గయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం, న్యూస్‌టుడే: జాతీయ నులిపురుగుల నిర్మూలన పథకంలో భాగంగా విద్యార్థులకు నులిపురుగల నిర్మూలన మాత్రలను పంపిణీ చేశారు. ఎదిర పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండలంలోని వెంకటాపురం జిల్లా పరిషత్, కేజీబీవీ, చిరుతపల్లి బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల్లో వైద్య సిబ్బంది మాత్రలను అందజేశారు. వైద్య సిబ్బంది రవి, రాంచందర్, మహేందర్‌రెడ్డి, బీఎన్ దేవి, సమ్మయ్య, జానకి, జడ్పీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వనమా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

చర్ల, న్యూస్‌టుడే: నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. స్థానిక కస్తూర్బా విద్యాలయంలో ఎంపీపీ కోదండ రామయ్య, సర్పంచి పున్నం జ్యోతిర్మయి, వైద్యాధికారులు జానకీరామయ్య, నాగరాజులు విద్యార్థినులకు ఈ మాత్రలను మింగించారు. ఉంజుపల్లి ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ మాత్రలను మింగించారు. సత్యనారాయణపురంలో వైద్యాధికారి మణికంఠారెడ్డి నేతృత్వంలో చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు మింగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వాజేడు, న్యూస్‌టుడే: చిన్నారులలో నులి పురుగుల వ్యాప్తిని నిరోధించేందుకు మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. వాజేడు మండల పరిధిలోని కొంగాల గ్రామంలో మాతాశిశు సంరక్షణ బృందం ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం గిరిజన ప్రాథమిక పాఠశాలలోని 26 మంది విద్యార్థులకు మాత్రలను మింగించారు. చిన్నారుల్లో నులి పురుగులను నిరోధించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో ఆరోగ్య సమస్యలను వైద్యాధికారి రాంబాబు వివరించారు. కార్యక్రమంలో మాతాశిశు సంరక్షణ బృందం వైద్యాధికారి రాంబాబు, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఉపాధ్యాయులు రాంబాబు, వైద్య పర్యవేక్షకుడు కోటిరెడ్డి, అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకురాలు లక్ష్మి తదితరులు ఉన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవా కార్యక్రమాలు భేష్

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: స్వచ్ఛంద సంస్థల సహకారంతో నేత్ర చికిత్సలు చేయించి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న మారుతీ కళాశాల కరస్పాండెంట్ డాక్టరు ఎస్ఎల్ కాంతారావు, వారికి సహకరించిన దాతల ఉదారత భేష్ అని భద్రాచలం ఆర్డీవో బి.శివనారాయణరెడ్డి అన్నారు. గురువారం భద్రాచలం మారుతీ నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్డీవో శివనారాయణరెడ్డి, సీఐ శ్రీనివాసులు కంటి శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసి, నిర్వాహకులను అభినందించారు. ముందుగా కళాశాల ప్రాంగణంలో ఆర్డీవో గ్రీన్ భద్రాద్రి సభ్యులు మొక్కనాటి కార్యక్రమం ప్రారంభించారు. కళ్లజోళ్లు కొనుగోలుకు దాతలు జీ.ఎస్.శంకర్‌రావు, రూ.12 వేలు, జనార్దన బట్టార్ రూ.20 వేలు, చారుగుళ్ల పూర్ణ చంద్రరావు జ్ఞాపకార్థం చారుగుళ్ల పద్మవెంకట రమణ రూ.15 వేలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రీన్ భద్రాద్రి ఉపాధ్యక్షుడు హరితమిత్ర గోళ్ల భూపతిరావు, లయన్స్ క్లబ్ కార్యదర్శి మాధవరెడ్డి, డాక్టరు సుబ్బరాజు, రాజారెడ్డి, వై. సూర్యనారాయణ, కడాలి నాగరాజు పాల్గొన్నారు.



కళాశాల ప్రాంగణంలో మొక్క నాటుతున్న ఆర్డీవో, గ్రీన్ భద్రాద్రి సభ్యులు

దొరలపాలనకు ముగింపు పలుకుతాం: రేగా

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ దొరలపాలన సాగిస్తున్నారని 2019 ఎన్నికల్లో దొరలపాలనకు ముగింపు పలకడం ఖాయమని పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఉద్ఘాటించారు. బుర్రవేముల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొమ్ముల కోటేశ్వరరావు మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని గురువారం ఆయన పరామర్శించారు. అనంతరం లక్ష్మీనగరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. కేసీఆర్ ఇచ్చిన ఎన్నికల హామీలను తుంగలోతొక్కి ప్రజల ఆశలను నిరాశలు చేశారని, రాష్ట్రంలో ఇసుక దందాలు, భూదందాలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. డ్రగ్స్ కుంభకోణంపై సిట్ ఏర్పాటు చేసిన కేసీఆర్ మియాపూర్ భూదందాలపై ఎందుకు సిట్ ఏర్పాటు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండు చేశారు. అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి దొరలపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సంగతితేల్చే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. నేరెళ్లలో ఇసుక వ్యవహారంలో అమాయకులైన ఎస్సీ, బీసీలపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం దారుణమని, పరామర్శలకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారని ఆరోపించారు. దుమ్ముగూడెం మండలంలోని ప్రగళ్ళపల్లి వద్ద ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి గిరిజన గ్రామాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లపు దుర్గాప్రసాద్, పార్టీ మండలశాఖ అధ్యక్షుడు లంకా అబ్బులు, నాయకులు సంగీతరావు, వెంకటసాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

ఒప్పంద మిరప సాగును సర్దుబాటు చేయాలి

అఖిలపక్ష నాయకుల డిమాండ్

వెంకటాపురం, న్యూస్‌టుడే: బహుళ జాతి సంస్థకు చెందిన ఒప్పంద మిరప సాగును సన్న, చిన్నకారు రైతాంగానికి సర్దుబాటు చేయాలని అఖిల పక్షం నాయకులు డిమాండు చేశారు. ఏవీటీ సంస్థ నిబంధనలను తుంగలో తొక్కుతూ స్థానిక నిర్వాహకులు అడ్డదారుల్లో వ్యవహరిస్తున్నారంటూ గురువారం సీపీఎం, సీపీఐ, తెదేపా, కాంగ్రెసు, భజపాలకు చెందిన అఖిలపక్షం నాయకులు తహసీల్దారు పాలకుర్తి భిక్షంకు ఫిర్యాదు చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రహదారుల భవనాలశాఖ అతిథి గృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అఖిలపక్షం కన్వీనర్ వంకా రాములు, నాయకులు తోట మల్లికార్జున రావు, పుల్లగుమ్మి జగన్మోహన్‌రావు, చిడెం మోహన్‌రావు, చిట్టెం ఆదినారాయణ, గ్యానం వాసులు మాట్లాడారు. దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో ఏవీటీ సంస్థ రైతుల ప్రయోజనాల కోసం ఒప్పంద మిరప సాగు చేయిస్తోందని ప్రస్తుత నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రైతులకు అందాల్సిన ఫలాలను రాజకీయ రంగు పులుముతూ వర్గ విభేదాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నచ్చిన వారికి 40 నుంచి 50 ఎకరాలకు ఒప్పంద సాగు అందిస్తూ గిరిజన, గిరిజనేతరులైన సన్న, చిన్నకారు రైతులను విస్మరిస్తున్నారని పేర్కొన్నారు విత్తనాలు, పురుగు మందులు తామే ఇస్తామంటూ చెప్పి ప్రస్తుతం బహిరంగ విపణిలో కొనుగోలు చేసుకోవాలని చెప్పడంతో రైతులకు ధరాభారం మోపుతున్నారని గతంలో లేని సంస్కృతిని సృష్టిస్తూ పంట సాగుకు ముందే అవసరం లేని లింగాకర్షణ బుట్టలు, గమ్‌షీట్ల పేరుతో ఒకరానికి రూ.వేలల్లో రైతుల వద్ద నిర్వాహకులు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. ఇదే క్రమంలో ప్రశ్నిస్తున్న వారిపై దుష్ప్రచారాలకు దిగుతూ రైతుల మధ్య వైషమ్యాలకు ఆజ్యం పోస్తున్నారని ఆరోపించారు. పేద రైతాంగానికి ఒప్పంద మిరప సాగు ఇచ్చే వరకు దశలవారీ ఆందోళనలు చేస్తామని అవసరమైతే కంపెనీ స్వస్థలానికి వెళ్లి రైతులకు న్యాయం జరిగేలా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రతీ రైతుకు 3 నుంచి 5 ఎకరాల్లో ఒప్పంద సాగును అప్పగించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు జాడి లక్ష్మీ, పీఏసీఎస్ డైరెక్టర్ కూసం సాంబశివరావు, వివిధ పార్టీల నాయకులు చిట్టెం రవి, హమీద్, కట్ల నర్సింహాచారి, హర్షవర్దన్, వాసు, రవి, ప్రకాశ్, దేవ, బాస్కర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అఖిలపక్ష కమిటీ కన్వీనర్ రాములు, నాయకులు


వద్దిపేట చెక్‌డ్యామ్ నిర్మించాలి: సీపీఎం

చర్ల, న్యూస్‌టుడే: చర్ల మండలంలోని పేద, మధ్య తరగతి రైతాంగ భూములకు సాగునీరు అందించే వద్దిపేట చెక్‌డ్యామ్ నిర్మించాలని సీపీఎం డిమాండ్ చేసింది. స్థానిక బీఎస్ రామయ్య భవన్లో గురువారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో మండల కార్యదర్శి రాయపూడి ఏసురత్నం పాల్గొని మాట్లాడారు. మండలంలోని 22 గ్రామాల్లోని 8 వేల ఎకరాల భూములకు సాగునీరు అందించే ఈ చెక్‌డ్యామ్ మంజూరు విషయంలో ప్రభుత్వం కాలం వెల్లదీస్తోందని ఆయన ఆక్షేపించారు. ప్రభుత్వం వద్దిపేట చెక్‌డ్యామ్ నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీలో ముఖ్యమైన నీటి వనరులకు మిషన్ కాకతీయ నిధులు కేటాయించాలని కోరారు. నాయకులు లంకా వెంకట్, కారం నరేశ్, కోటి ముత్యాలరావు, రాజారావు, లంకరాజు, పాలెం చుక్కయ్య, ముదిండి రాంపండు, గొర్రె నాగరత్నంలు పాల్గొన్నారు.

విద్యుత్తు అంతరాయాల నియంత్రణకు ప్రక్షాళన

ఈనాడు కథనానికి స్పందన

వెంకటాపురం, న్యూస్‌టుడే: వెంకటాపురం మండలంలో విద్యుత్తు అంతరాయాలకు అడ్డుకట్టే వేసేందుకు ఆ శాఖ అధికారులు ప్రక్షాళన చేపట్టారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ తీసుకున్నారు. ఈనెల 4 తేదీన 'సాంకేతిక లోపాలు సరఫరాకు అంతరాయాలు' అనే శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంలో యంత్రాంగంలో కదలిక వచ్చింది. పట్టణ ఫీడర్‌లో అంతరాయాలు లేకుండా విద్యుత్తును అందించే బ్రేకర్‌కు మోక్షం ఎట్టకేలకు మోక్షం కలిగింది. ఆ బ్రేకర్ మరమ్మతులతో మూలకు చేరిన విషయాన్ని ఉదహరిస్తూ కథనం ప్రచురితం కావడంతో ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఉప కేంద్రాన్ని పరిశీలించారు. వెంకటాపురం విద్యుత్తు ఉప కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న మరికాల ఎత్తిపోతల పథకంకు చెందిన బ్రేకర్‌కు పట్టణ ఫీడర్ లైన్‌ను అనుసంధానం చేసేలా చర్యలు తీసుకున్నారు. 33 కేవీ ప్రధాన విద్యుత్తు లైన్‌లో సాంకేతిక సమస్యలను గుర్తించి బాగు చేసే పనిలో నిమగ్నమయ్యారు. వీరభద్రవరం, పాలెం, పాత్రాపురం, ఉప్పేడు, వెంకటాపురం ప్రాంతాల్లో ప్రధాన లైన్‌లో సాంకేతిక సమస్యలను పరిష్కరించేలా ప్రతీ స్తంభం పరిశీలించే పనులు చేపట్టినట్లు ఏఈ మోహన్‌రెడ్డి తెలిపారు.



వెంకటాపురం పట్టణ బ్రేకర్ ఏర్పాటు చేసిన దృశ్యం

CLASSIFIEDS

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



AGRIBUSINESS

POULTRY

నాటు కోళ్ళు, నాటు కోడి గ్రుడ్లు, కౌజు పిట్టలు బల్క్‌గా సప్లై చేయబడును. సంప్రదించండి. Cell: 95156 91543, 70137 10104.

AUTOMOTIVE

హోండా వారి కానుక ప్రభుత్వ ఉద్యోగులకు, బ్యాంక్ ఎంప్లాయిస్ మరియు రిటైర్డ్ అయిన వారి కోసం ప్రతి హోండా మోటార్ సైకిల్ కొనుగోలుపై 2,000/- రూ॥లు డిస్కౌంట్ ఆఫర్ పొందగలరు. ఈ ఆఫర్ కేవలం 15/08/2017 మాత్రమే. సంప్ర॥ 9059810579, 9573097790

BUSINESS SERVICES

BUSINESS OFFER

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చెసై. రోజు 3,000 సంపాదించుకోవచ్చు. అచ్చు మైనము మేము ఇస్తాము. No Charges. ✆ 07338784267, 09790852975.

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే. మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ప్రై॥, ✆ 97059 29911.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్, సాయి విగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788, (నో ఛార్జెస్).

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 90302 18788.

మంచి వ్యాపార అవకాశం. 5-30% డిస్కౌంట్‌తో మీకు నచ్చిన బ్రాండెడ్ కిరాణా పొందండి. రికమెండ్ ద్వారా అధిక ఆదాయం. స్టాకిస్టులు కావలెను. ✆ 81063 38009, 98480 67455.

FOR SALE

హైక్వాలిటి హాస్పిటల్ ఎక్విప్‌మెంట్ ఈ నెల 15లోపున సరసమైన ధరకు అమ్మబడును. సంప్ర॥ 89788 00241, 88012 52440.

EDUCATION

DISTANCE EDUCATION

Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Sc, MSW, BLISC, MLISC, M.Com Sri AIMS Educational Consultancy, Wyra Road, Khammam.Cont: 9704405505

REAL ESTATE

FLAT FOR SALE

ఖమ్మం పట్టణంలో బైపాస్‌రోడ్ NTR సర్కిల్‌కు అతి సమీపంలో RJD, Wgl వారి అనుమతి పొందిన 2BHK లగ్జరీ అపార్టుమెంట్స్ 1045 to 1250 Sft వరకు బ్యాంక్‌లోన్, అందరికి అందుబాటు ధరలో లభించును., 9849237949, 9849867999

HOUSE FOR SALE

30 లక్షలు, కొత్తగూడెం సింగరేణి హాస్పిటల్ దగ్గర 266 గ॥ డబుల్ బెడ్ రూమ్, హాల్, కిచెన్, కార్ పార్కింగ్ పట్టా, రిజిస్ట్రేషన్ గల ఇల్లు అమ్మబడును. రిటైర్డ్‌మెంట్ అయినవారికి అనుకూలం. శివరావు, సెల్: 9395149706

LAND FOR SALE

సూర్యాపేట జిల్లా, మోతే మండలములో నాయకన్‌గూడెంకు 1 KM దూరంలోగల 5.35 ఎకరముల వ్యవసాయ భూమి మరియు 4 వేల చ॥అ॥ Shed అమ్మకానికి కలదు. ఆసక్తిగల కొనుగోలుదారులు సంప్రదించండి: 7674838779.

PLOT FOR SALE

కేవలం రూ: 2,99,000/-లకే 150 చ॥గ॥ ఇంటిస్థలం హైదరాబాద్ సిటీలో ప్లాంటేషన్‌తో (హైదరాబాద్ నుండి ఖమ్మం హైవేలో) చౌటుప్పల్ టౌన్ 7396012127/ 9948078062

ఖమ్మం కార్పోరేషన్‌ను అనుకొని ISO ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ సర్టిఫైడ్ కలిగిన వెంచర్ నందు 111 గజాల ఇండ్ల ప్లాటు, హాలిడే స్పాట్‌తో లక్షా 75 వేలు మాత్రమే. వాయిదాలు కలవు. డైరెక్టర్: కమల్, 8886612282

ఓపెన్ ప్లాట్స్ అమ్మబడును. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో రఘునాధపాలెం స్టేజీ దగ్గరలో అతి తక్కువ ధరల్లో తూర్పు/ పడమర ప్లాట్లు గజం 2 వేలకే అమ్మబడును. 7993841894, 7731054616

ఖమ్మం పట్టణములోని ధాన్యాయిగూడెం పార్క్ దగ్గర రెయిన్‌బోనగర్‌లోని 11 వ నెంబర్ ప్లాట్ తూర్పు రోడ్డుకు మరియు 91 వ ప్లాట్ పడమర రోడ్డుకు అమ్మకమునకు గలవు. సంప్ర॥ 9963869469, 9492115796.

LEASE/RENT

పెట్రోల్ బంకులకై మెయిన్‌రోడ్డు స్థలం లీజు/అమ్మకానికి కలదు. కావల్సినవారు వెంటనే సంప్రదించండి. ఖమ్మం. సెల్ 9885141117

JOBS

URGENT Req: Sales Managers in Star Health Ins. Co. Your area wise. Good Salary+ Incentives. ✆ 7799558844/ 7799323478.

Visa & Imigration Services urgent Recruitment in Canada & Singapore. B.E, Diploma, PG, UG, Hospitality & Hotel Management Candidates in all Catogires. Send C.V. Sree Sai Vinayaka Consultency, 9703553148. Email: sreesaikmm@gmail.com. Website: www.sreesaivinayaka.com

మీజిల్లాలోని కంపెనీలలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. జీతం: 13 నుండి 16 వేలు+ బోనస్ 2 వేలు & రూము+ భోజనం ఫ్రీ. సెల్: 8886418433.

ప్రముఖ కార్పొరేట్ సంస్థలో ఉద్యోగం చేయుటకు 300 మంది యువతి/యువకులు వెంటనే కావలెను. జీతం: 15-25 వేలు (ఇది కన్సల్‌టెన్సీ కాదు), ఖమ్మం. సెల్ 9849990541

ప్రముఖ హాస్పిటల్ నందు B/M ఫార్మసీ, B.Sc. నర్సింగ్, ANM, GNM, MPHW, కాంపౌండర్, MLT, DMLT, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, PRO's, వాచ్‌మెన్, సెక్యూరిటీ కావలెను. ఖమ్మం. సెల్ 8142764765, 7036943278

ప్రముఖ లి॥ కంపెనీలలో పనిచేయుటకు సూపర్ వైజర్లు, హెల్పర్లు, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీతం: 16 వేలు + OT, రూము+భోజనం ఫ్రీ. స్పందన సర్వీసెస్. 9618961130.

రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు M.M's-10 no's, D.M's-5 no's, A.M's-5 no's కావలెను. Sal: 15,000-24,000 PM + ఇన్‌సెంటీవ్స్ కలవు. రియల్‌ఎస్టేట్ అనుభవం ఉండి, టీమ్‌తో సంప్ర॥ వారికి ప్రాముఖ్యత ఇవ్వబడును. Rtd., VRS, ఇన్సూరెన్స్, ఏజెంట్స్, గృహిణులు P/T, F/T వారు కూడా సంప్ర॥. సెల్ 9951997435, 8522997378

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ Hyderabadలో మార్కెటింగ్ చేయుటకు M/F Manager & ఏజెంట్లు కావలెను. మంచిజీతం+ కమీషన్. ఉచిత వసతి కలదు. ✆ 9652603300, 9581380134.

సింగ్‌పూర్, సైప్రెస్, పోలెండ్, మలేషియా మరియు గల్ఫ్ దేశాలలో ఉద్యోగావకాశాలు కలవు. ఆకర్షణీయమైన జీతం+ వసతి. ✆ 93931 50055, 93932 50055.

ఖమ్మంజిల్లా, సొంత మండలాల్లో వర్క్ చేయుటకు ఫీల్డ్ అసిస్టెంట్స్, సూ॥వైజర్స్, స్త్రీ/ పు కావలెను. జీ: 8 to 12 వేలు, అ: 10th, Inter. ✆ 96421 00245.

HYD 5 స్టార్ హోటల్‌లో పనిచేయుటకు హెల్పర్స్, సర్వీస్ బాయ్స్ కావలెను. జీతం: 6వే- 12వేలు. Age: 18-25 రూం+ మీల్స్ ఫ్రీ. బస్‌పాస్ ఫ్రీ. ✆ 9581678034/ 8639879970

MARKETING / SALES

J.S.R. గ్రూప్ సన్‌సిటీ యాదగిరిగుట్ట, వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్‌లీడర్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+కమీషన్+ఇన్సెంటీవ్స్ ఇవ్వబడును. Ph: 7799893899

TOURS & TRAVELS

Sep -15: కావేరి పుష్కర యాత్ర రామేశ్వరం, గురువాయురు 31 క్షేత్రాలు 10 రో॥ ★ Sep -26: పూరి యాత్ర 5 రో॥ విఠల్ మహాలక్ష్మి టూర్స్. ✆ Ph: 9849677544

శ్రీ మానస ట్రావెల్స్ కావేరి నది పుష్కర యాత్ర 3/9 శ్రీరంగం, రామేశ్వరం, పళని 12 రో. 38 క్షే॥ రూ. 8000. 15/9 తలకావేరి, గోకర్ణం, మైసూరు 10 రో. 22 క్షే॥లు. బ+టీ+బో 9000/- సం: 9493609403

కడుపు నింపుతాం.. కళాశాలకు రమ్మన్నారు?

మూణ్నెళ్లయినా జాడే లేని మధ్యాహ్న భోజనం

ఉభయ జిల్లాల్లో 33 ప్రభుత్వ జూ. కళాశాలలు

ఇంటి నుంచి తీసుకెళ్లకుంటే విద్యార్థులకు పస్తులే



సత్తుపల్లి, కారేపల్లి, న్యూస్‌టుడే

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం గతేడాదే ప్రకటించింది. కానీ ఈ ఏడాది తరగతులు ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా మధ్యాహ్న భోజనం విద్యార్థులకు కలగానే మిగిలిపోయింది. దీంతో సుమారు 60 శాతం మంది విద్యార్థులు ఇళ్ల నుంచే భోజనాన్ని తెచ్చుకుంటుండగా.. వివిధ కారణాలతో సుమారు 40 శాతం మంది పేద విద్యార్థులు పస్తులుంటున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 5,500 మంది, ఖమ్మం జిల్లాలోని 19 కళాశాలలో 4,000 మందికి పైగా విద్యార్థులు ఈ ఏడాది విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో అత్యధికులు గ్రామీణ, తండా ప్రాంతాలకు చెందిన పేద కుటుంబాల విద్యార్థులే. ప్రైవేటు కళాశాలల్లో రూ.వేలకు వేలు ఫీజులు చెల్లించే స్తోమత లేక చాలా మంది ప్రభుత్వ కళాశాల్లో ప్రవేశాలు పొందారు. పరిసర గ్రామాల నుంచి రాకపోకలు సాగించే విద్యార్థులు అధికంగా ఉన్నారు. జూలూరుపాడు మండలంలో కళాశాల లేకపోవటంతో 22 కి.మీ. దూరంలో ఉన్న కొత్తగూడెం, లేదంటే 14 కి.మీ. ఉన్న ఏన్కూరుకు వెళ్లి చదువుకుంటున్నారు. కొణిజర్లలోనూ కళాశాల లేకపోవటంతో పేద విద్యార్థులు 20 కి.మీ. దూరంలో ఉన్న ఖమ్మంకు, లేదంటే 12 కి.మీ. దూరంలో ఉన్న వైరాకు వెళ్తున్నారు. తల్లాడ ప్రాంత విద్యార్థులు 9 కి.మీ. దూరంలోని వైరాకు, 14 కి.మీ. ఉన్న కల్లూరు కళాశాలను విద్యాభ్యాసానికి ఆశ్రయిస్తున్నారు. కూసుమంచిలోనూ కళాశాల లేకపోవటంతో 20 కి.మీ. దూరంలో ఉన్న పిండిప్రోలు, లేదంటే 20 కి.మీ. దూరంలోని నేలకొండపల్లి వెళ్లి చదువుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తే వేలాది మంది పేద విద్యార్థులు పస్తులు ఉండకుంటా చక్కగా చదువుకుంటారు.

నాడు హడావుడి

ప్రవేశాల కోసం ప్రైవేటు కళాశాలలు విద్యార్థులకు నగదు బహుమతులూ ప్రకటించిన విషయం తెలిసిందే. వారి తాయిలాలతో అడ్మిషన్లు పెంచుకునేందుకు విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల పడిన తిప్పలు అన్నీ ఇన్నీ కావు. బృందాల వారీగా లక్ష్యాలు పెట్టుకుని మరీ అడ్మిషన్ల కోసం అధ్యాపకులు ఇంటింటి ప్రచారం సాగించారు. ప్రభుత్వ కళాశాలలో పుస్తకాలతో పాటుగా విద్యార్థులకు ఉచితంగా ఈ ఏడాది నుంచి మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తల్లిదండ్రులకు నచ్చజెప్పారు. దీంతో చాలా మంది పేదింటి పిల్లలు ప్రభుత్వ కళాశాల విద్యవైపు మొగ్గుచూపారు. తీరా విద్యా సంవత్సరం ప్రారంభం అయిన తర్వాత నేటి వరకు సర్కారు ఇచ్చిన హామీని అమలు చేయలేకపోయింది. ఈ ప్రభావం కళాశాలల నిర్వహణపై పడుతుందని అధ్యాపకులు అసంతృప్తితో ఉన్నారు. ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని ఇప్పటికే విద్యార్థి సంఘాలు ఆందోళనను ముమ్మరం చేశాయి. ఇప్పటికైనా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆదేశాలు అందలేదు

- ఆంద్రూస్, డీఐఈవో, ఉభయ జిల్లాలు

ఇప్పటి వరకు మధ్యాహ్న భోజన అమలుకు సంబంధించి మాకు ఎలాంటి ఆదేశాలు అందలేదు. ఈ ఏడాదికి పథకం అమలవుతుందో లేదో కూడా స్పష్టత లేదు. అందుకే కళాశాలలకు సమాచారం కూడా ఇవ్వలేదు.

సార్వత్రిక విద్యార్థులకు తత్కాల్ ఫీజు అవకాశం

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో పది, ఇంటర్ పరీక్షలకు నేటితో అపరాధ రుసుముతో ఫీజు చెల్లించే గడువు ముగుస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. విజయలక్ష్మిబాయి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవేళ పరీక్ష ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న వారు తత్కాల్ పద్ధతిపై ఈనెల 16 నుంచి 21 వరకు సంబంధిత ఉన్నత పాఠశాలల, కళాశాలల వారిని సంప్రదించి అనంతరం మీసేవ పరీక్ష కేంద్రాల్లో ఫీజు చెల్లించాలని ఆమె కోరారు. పదో తరగతి థియరీ సబ్జెక్టుకు రూ.100లు, తత్కాల్ పరీక్ష ఫీజు రూ.500లు కాగా, ఇంటర్మీడియట్‌కు థియరీ సబ్జెక్టుకు రూ.150లు, ప్రాక్టికల్ సబ్జెక్టుకు రూ.100లు, తత్కాల్ ఫీజు రూ.1000ల చొప్పున చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజయలక్ష్మిబాయి కోరారు.

జాతీయ విలువిద్య పోటీల్లో భద్రాద్రి విద్యార్థులు

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: జాతీయ గిరిజన క్రీడా విభాగం ఇటీవల న్యూదిల్లీలో నిర్వహించిన జాతీయ విలు విద్య పోటీల్లో భద్రాద్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు స్వర్ణ, రజత పతకాలు సాధించి పేరు తెచ్చారని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.గోపి తెలిపారు. విద్యార్థులను గురువారం అభినందించారు. బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్న పి.రవీందర్ స్వర్ణ పతకం సాధించగా, టీ.కళ్యాణ్, బి.బుచ్చిరాజులు రజత పతకం సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించడం కళాశాలకు గర్వకారణంగా ఉందని అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

ఆడపడుచులకు చీరలు

★ బతుకమ్మ పండగకు పంపిణీ

★ జిల్లాలో అర్హులు 3.25 లక్షల మంది

కొత్తగూడెం: తెలంగాణ ఆడపడుచులకు ప్రత్యేక పండగ బతుకమ్మ. ఈ పండగకు రాష్ట్ర ప్రభుత్వం చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఆహార భద్రతకార్డు కలిగిన మహిళలకు ఉచితంగా వీటిని అందజేయనున్నారు. తొలుత ఈ పంపిణీ చౌకధరల దుకాణాల ద్వారా చేయాలని అనుకున్నా.. తాజాగా గ్రామీణాభివృద్ధిశాఖకు అప్పగించారు. 18 ఏళ్లు.. ఆపై వయస్సు కలిగిన ఆడపడుచుల లెక్క తేల్చాలని పౌరసరఫరాలశాఖకు ఆదేశిలిచ్చారు. ఈ మేరకు ఆశాఖ ఆహారభద్రత కార్డుల్లో నమోదై ఉన్న మహిళల పేర్లను గుర్తించారు. వారి గణాంకాల ప్రకారం జిల్లాలోని 23 మండలాల్లో 3,25,104 మంది ఆడపడుచులు ఉన్నట్లుగా లెక్క తేల్చారు.

రంజాన్ సహా ఇతర వర్గాల పండగలకు ఉచితంగా దుస్తులను ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదే మాదిరిగా హిందూ మహిళలకు బతుకమ్మ సంబరాల్లో చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించడం ఆయా వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. సెప్టెంబర్ 28 నుంచి బతుకమ్మ సంబరాలు ప్రారంభం కానున్నాయి. దీనికి వారం రోజుల ముందుగానే గ్రామాలవారీగా మహిళా సమాఖ్యల ద్వారా చీరలను పంపిణీ చేయనున్నారు. జిల్లాలో ఆహారభద్రతకార్డులు కలిగిన కుటుంబాలు 2,75,540 ఉండగా ఇందులో బతుకమ్మ చీరలకు అర్హులైన వారు 3,25,104 అని లెక్కతేల్చారు. వీరందరికి రూ.230 విలువైన చేనేత చీరను అందించనున్నారు.

జిల్లాలోని 23 మండలాల వారీగా లబ్ధిచేకూరే మహిళల సంఖ్య ఇలా..

మండలం	మహిళలు
సుజాతనగర్	9,362
చుంచుపల్లి	11,148
లక్ష్మీదేవిపల్లి	11,992
కొత్తగూడెం	22,413
భద్రాచలం	12,297
పాల్వంచ	31,767
దుమ్ముగూడెం	15,193
చర్ల	14,673
మణుగూరు	19,326
బూర్గంపాడు	18,546
పినపాక	10,962
అశ్వాపురం	12,466
గుండాల	4,984
ఇల్లెందు	29,314
అశ్వారావుపేట	18,693
చంద్రుగొండ	9,227
ములకలపల్లి	12,124
టేకులపల్లి	16,554
జూలూరుపాడు	11,003
దమ్మపేట	17,880
ఆళ్లపల్లి	3,478
అన్నపురెడ్డిపల్లి	6,406
కరకగూడెం	5,296

పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

కామేపల్లి, న్యూస్‌టుడే: పురుగుమందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. హెడ్‌కానిస్టేబుల్ సయ్యద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని జాస్తిపల్లికి చెందిన చింతల నాగేశ్వరరావు(45) కొంతకాలం క్రితం రైల్వే ప్రమాదంలో గాయపడ్డాడు. అప్పటి నుంచి మతిస్థిమితం సరిగా ఉండడం లేదు. దీంతో మంగళవారం పురుగుమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వైద్య సేవల నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. వైద్య సేవలు పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

ఐదు కేసులు కొట్టివేత

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: 2012లో భూర్గంపాడు మండలంలోని ఏటీఎంలో అక్రమంగా నగదు డ్రా చేసినందుకు నమోదైన 5 కేసులను గురువారం భద్రాచలంలోని జ్యుడిషయల్ కోర్టులో కొట్టివేసినట్లు న్యాయవాది అంబేడ్కర్ తెలిపారు. జడ్జి కేకేవీ బులికృష్ణ ముద్దాయిలయిన మంజుదర్, నరేంద్ర, ఆసిత్‌లపై భూర్గంపాడు పోలీసులు నమోదు చేసిన అభియోగాలు రుజువు కాకపోవడంతో 5 కేసులను కొట్టివేసినట్లు తెలిపారు. ముద్దాయిలను నిర్దోషులుగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ కేసులకు న్యాయవాదులుగా కె.విద్యాసాగర్, అంబేడ్కర్ వాదించినట్లు తెలిపారు.

ఇద్దరి అరెస్టు

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: బాలికను అపహరించి, అత్యాచారానికి పాల్పడ్డ ఘటనలో పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టు రిమాండుకు పంపారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలీ విధంగా ఉన్నాయి. . ఈ నెల 3న దొంతికుంట కాలనీకి చెందిన 13 ఏళ్ల బాలికను అదే కాలనీకి చెందిన పచ్చినీల రామకృష్ణ, గోగులకుంట నవీన్ ఇద్దరు అపహరించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటనపై సీఐ టి.రవికుమార్ సమగ్ర విచారణ చేపట్టి నిందితులైన రామకృష్ణ, నవీన్‌లను గురువారం అరెస్టు చేసి సత్తుపల్లి కోర్టు రిమాండుకు పంపారు.

అనాథాశ్రమానికి ఐదుగురు చిన్నారుల తరలింపు

ములకలపల్లి, న్యూస్‌టుడే: గత కొంతకాలం నుంచి పూసుగూడెం పంచాయతీలోని కొమ్ముగూడెం గ్రామంలో దయా నిలయం పేరుతో అనాథాశ్రమాన్ని శ్యామ్‌కుమార్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. ఈ ఆశ్రమంలో ఐదుగురు చిన్నారులు ఉంటున్నారు. అందులో ఇద్దరు బాలురు, ముగ్గురు బాలికలు ఉన్నారు. ఆశ్రమంలో సరైన వసతులు లేవని దీంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని ఐసీడీఎస్ అధికారులు కలెక్టర్‌కు విన్నవించారు. దీనికి స్పందించిన కలెక్టర్ రాజీవ్‌గాంధీ ఐసీడీఎస్, పోలీసు శాఖలకు చిన్నారులను కొత్తగూడెంలోని అనాథాశ్రమానికి తరలించాలని ఆదేశించారు. ఆయన ఆదేశానుసారం గురువారం పోలీసుల సమక్షంలో చిన్నారులను కొత్తగూడెం అమ్మ అనాథాశ్రమానికి తరలించినట్లు దమ్మపేట ఐసీడీఎస్ సీడీపీవో ప్రభావతి తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నరసింహారావు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నారులను కొత్తగూడెం తరలిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

నేత్రదానం

ఖమ్మం వైద్యవిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలోని బుర్హాన్‌పురానికి చెందిన వల్లోజి రాజయ్య(55), కృష్ణా జిల్లా వత్సవాయి నివాసి చల్లా నర్సింహారావు(27) గురువారం మృతి చెందారు. వారి నేత్రాలను కుటుంబసభ్యులు దానం చేశారు. ఆ నేత్రాలను సేకరించి వాసన్ ఐ బ్యాంకుకు పంపినట్లు ఖమ్మం నేత్రనిధి కార్యదర్శి రాయపూడి అనంత పద్మనాభం ఓ ప్రకటనలో తెలిపారు.

తోడుగా వెళ్లి.. తిరిగి రాని లోకాలకు..

★ లారీ-ఆటో ఢీకొన్న ప్రమాదంలో తండ్రీ కుమార్తెల దుర్మరణం ★ కూతుర్ని దింపేందుకు వెళ్తుండగా ప్రమాదం

ఏన్కూరు, న్యూస్‌టుడే: తన ఇంట్లో శుభకార్యానికి వచ్చిన కూతుర్ని తిరిగి అత్తింటికి పంపించేందుకు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీ కూతుళ్లు మృత్యువాత పడిన విషాద సంఘటన ఏన్కూరు మండలం గార్లఒడ్డు సమీపంలో గురువారం చోటుచేసుకుంది. గార్లఒడ్డు సమీపంలో లారీ, ఆటో ఢీకొన్న ప్రమాదంలో తల్లాడ మండలం బాలపేటకు చెందిన పాలెపు శ్రీను(55), ఎన్నెం నందిని(32) దుర్మరణం పాలయ్యారు. పోలీసులు కథనం ప్రకారం.. బాలపేటకు చెందిన శ్రీను ఇంట్లో తన కుమారుడి తనయుని (మనవడు) పుట్టు వెంట్రుకల వేడుక ఉండటంతో ఏన్కూరులో ఉంటున్న ఆయన కూతురు నందిని గురువారం ఉదయం వచ్చింది. మధ్యాహ్నం వరకు శ్రీను కుటుంబసభ్యులతో సంతోషంగా గడిపారు. సాయంత్రం 4 గంటల సమయంలో నందినిని ఏన్కూరులో దింపేందుకని తన సొంత ఆటో ట్రాలీలో బయలుదేరాడు. గార్లఒడ్డు సమీపంలోకి రాగానే కొత్తగూడెం నుంచి తల్లాడ వైపు వెళ్తున్న పార్శిల్ లారీ వీరి వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఆటో నుజ్జునుజ్జు కావడంతో శ్రీను అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్ర గాయాలతో అపస్మారకస్థితిలో ఉన్న నందినిని హుటాహుటిన 108 అంబులెన్స్‌లో ఖమ్మం తరలిస్తుండగా ఆమె మార్గం మధ్యలో మృతిచెందింది. అప్పటి వరకు తమతో సంతోషంగా ఉన్న తండ్రీ కూతుళ్లు మృతిచెందిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రక్తపుమడుగులో ఉన్న శ్రీను మృతదేహాన్ని చూసి కుటుంబికులు బోరున విలపించారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై తోట నాగరాజు సందర్శించి కేసు నమోదు చేశారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం దర్యాప్తు చేపట్టారు.



సంఘటన స్థలంలో శ్రీను మృతదేహం



నందిని మృతదేహం



శ్రీను మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

తెల్లారాక వస్తానని చెప్పి..

ఇల్లెందుకు చెందిన వెంకటేశ్, నందిని దంపతులు జీవనోపాధి నిమిత్తం రెణ్నెళ్ల క్రితం ఏన్కూరుకు వచ్చారు. స్థానిక కూడలిలో నాలుగు చక్రాల బండిపై చిరు హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఉషాజ్యోతి (11), మణికంఠ (9) ఇద్దరు సంతానం. ఉదయం, సాయంత్రం హోటల్ నడుపుతూ దంపతులు తమ పిల్లలను చదివిస్తున్నారు. రెండు నెలల క్రితమే ఏన్కూరుకు వచ్చారు. చుట్టుపక్కల వారితో కలుపుగోలుగా ఉండేవారు. గురువారం ఉదయం నందిని తన పుట్టిల్లు ఉన్న బాలపేట వెళ్తూ.. శుక్రవారం ఉదయం తిరిగి వస్తానని భర్తకు చెప్పింది. శుభకార్యం కాగానే భర్త ఒక్కడే హోటల్ నిర్వహించడం కష్టంగా ఉంటుందని భావించి సాయంత్రమే తిరిగి బయలుదేరింది. ఈ విషయాన్ని సంఘటనా స్థలం వద్ద గుర్తుచేస్తూ ఆమె భర్త వెంకటేశ్ కన్నీరుమున్నీరయ్యాడు. తన పిల్లలకు దిక్కెవరంటూ విలపించాడు. తండ్రీకూతుళ్ల మృతితో బాలపేట, ఏన్కూరు కూడలిలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

గుర్తు తెలియని వాహనం ఢీకొని 15 గొర్రెల మృతి

మరో ఎనిమిది జీవాలకు తీవ్రగాయాలు ★ జీవనాధారం కోల్పోవడంతో రోదించిన బాధిత కుటుంబం

కూసుమంచి, న్యూస్‌టుడే: ఒక వాహనదారుని నిర్లక్ష్యం.. ఓ పేద కుటుంబ జీవనాధారం కోల్పోయేందుకు కారణమైంది. గొర్రెల పెంపకం చేపడ్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న కాపరి కుటుంబంలో విషాదాన్ని నింపింది. కూసుమంచి మండలం నాయకన్‌గూడెంలో గురువారం తెల్లవారుజామున జరిగిన రహదారి ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన దుబాని రవి అనే గొర్రెల కాపరికి చెందిన 15 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మరో ఎనమిది గొర్రెల కాళ్లు విరిగి, శరీరంపై పలు గాయాలపాలై నడవలేని పరిస్థితిలో మిగిలాయి. రవికి చెందిన గొర్రెలు రాత్రి సమయంలో నివాసానికి సమీపంలోనే ఉన్న సాగర్‌ఎడమ కాలువ కట్టపై పడుకున్నాయి. తెల్లారుజామున లేచిన గొర్రెల మంద ఖమ్మం- హైదరాబాద్ రహదారిపైకి వెళ్లగా, రహదార్లో వెళ్లిన గుర్తుతెలియని వాహనం గొర్రెల మందను ఢీకొని వెళ్లింది. దీంతో 14గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో గొర్రె తర్వాత మృత్యువాత పడింది. మరో ఎనిమిది గొర్రెలకు కాళ్లు విరిగి నడవలేని స్థితిలో ఉన్నాయి. మృతి చెందిన గొర్రెలను చూసిన కాపరి కుటుంబసభ్యులు బోరున విలపించారు. సుమారు రూ.లక్షకు పైగా నష్టం వాటిల్లడంతో పేద కుటుంబం ఆర్థికంగా చితికిపోయినట్లయింది. గొర్రెలకాపరి దుబాని రవి ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వాహనాన్ని గుర్తించేందుకు ప్రయత్నం చేస్తున్నారు.



ప్రమాదంలో మృతిచెందిన గొర్రెలు, పరిశీలిస్తున్న గ్రామస్థులు

రైలు తగిలి వ్యక్తికి తీవ్ర గాయాలు

బోనకల్లు, న్యూస్‌టుడే: రైలు ఎక్కి వెళ్లేందుకు టిక్కెట్టు కొనుక్కొని ప్లాట్‌ఫాంపై కూర్చొని ఉన్న వ్యక్తికి రైలు తగిలి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం బోనకల్లు రైలు నిలయంలో జరిగింది. కృష్ణా జిల్లా వత్సవాయికి చెందిన చల్లా నరసింహారావు(26) భార్య. . భర్తతో గొడవపడి పుట్టింటికి వెళ్లింది. ఆమెను తీసుకొచ్చేందుకు నలుగురు పెద్దమనుషుల్ని తీసుకొని ఆంధ్రప్రదేశ్‌లోని జీ కొండూరు వెళ్లేందుకు బోనకల్లు రైల్వే స్టేషన్‌కు వచ్చారు. టిక్కెట్టు కొనుక్కొని ఫ్లాట్‌ఫాంపై కింద కూర్చొని కాళ్లు ట్రాక్ వైపు చాపుకొన్నాడు. రైలు వచ్చే సమయంలో లేద్దామనుకున్నాడు. రైలు రావటంతో లేవబోయే లోపు రైలు తగిలి ప్లాట్‌ఫాంకు రైలుకు మధ్యలో పడటంతో రెండు కాళ్లు తెగిపోయాయి. 108లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

లారీ ఢీకొని వృద్ధురాలి మృతి

ముదిగొండ, న్యూస్‌టుడే: పింఛను డబ్బులు కోసం వచ్చిన వృద్ధురాలిని లారీ ఢీకొట్టడంతో మృతి చెందిన సంఘటన ముదిగొండలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ముత్తారం గ్రామానికి చెందిన నారపొంగు సత్తెమ్మ(76) పింఛను డబ్బులు తీసుకోవడానికి ముదిగొండ బ్యాంకు దగ్గరకు వచ్చింది. పోలీస్‌స్టేషన్ సమీపంలో రోడ్డు దాటుతుండగా ఖమ్మం నుంచి కోదాడ వెళుతున్న లారీ ఢీకొట్టింది. దీంతో సీతమ్మ కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది.

277 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కల్లూరు, న్యూస్‌టుడే: పేదల కడుపు నింపేదుకు రాయితీపై ప్రభుత్వం రేషన్‌బియ్యం అందజేస్తుంటే, వాటిని కొనుగోలు చేసి మిల్లుల్లో మరఆడించి సన్నబియ్యంలో దర్జాగా కలుపుతూ కొందరు సొమ్ము చేసుకొంటున్నారు. ఖమ్మం జిల్లా కల్లూరులో వేణుగోపాల రైస్ ఇండస్ట్రీలో ఇలాంటి తంతే నడుస్తోంది. రైస్‌బిల్లులోకి అక్రమంగా రేషన్‌బియ్యం వస్తుందని దానిని రీసైక్లింగ్ చేస్తున్నారనే పక్కా సమాచారంతో ఎస్సై పవన్‌కుమార్ గురువారం తనిఖీలు నిర్వహించారు. మిల్లులో ఉన్న మినీట్రక్కు, ట్రాక్టరుపై ఉన్న రేషన్‌బియ్యం 50 క్వింటాళ్లుగా భావించినా అది 70 క్వింటాళ్లుగా తేలింది. పౌరసరఫరాల అధికారులకు సమాచారం అందించగా సత్తుపల్లి ఇన్‌ఛార్జి డీటీ మురళీకృష్ణ, ఖమ్మం అర్బన్ డీటీ సునీల్‌రెడ్డి, రూరల్ టీటీ బి. రంజిత్‌కుమార్ అక్కడికి వచ్చి పరిశీలించగా మిల్లులో మరో 200 క్వింటాళ్లపైగా రేషన్‌బియ్యం ఉన్నట్లు గ్రహించారు. ఈ బియ్యాన్ని కల్లూరు మండలం వాచ్యానాయక్‌తండాకు చెందిన చందు, కల్లూరుకు చెందిన మినీట్రక్కు యజమాని మాచర్ల రాంబాబు, కృష్ణా జిల్లా తిరువూరు మండలం మునికుళ్లకు చెందిన శీలం రామ్మోహన్‌రెడ్డి, రామకనకాచారీ ఇక్కడికి తరలించినట్లు విచారణతో తేలిందని డీటీ మురళీకష్ణ తెలిపారు. మిల్లులో దొరికిన వీటిని స్వాధీనం చేసుకొని మరో మిల్లుకు తరలించి రసీదు తీసుకున్నారు. అనంతనం మినీ ట్రక్కు, ట్రాక్టర్‌ను సీజ్‌చేసి ఎస్సై పవన్‌కుమార్‌కు అప్పగించారు. మిల్లు యజమాని సహా బియ్యం సరఫరా చేస్తున్న నలుగురిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈదాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ రామకృష్ణారెడ్డి, సాంబశివరావు, రామకృష్ణ, రాము, సింగ్ తదితరులు పాల్గొన్నారు.




మిల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు


ఎస్సారెస్పీ ప్రాజెక్టుపైకి వెళ్తున్న ముఖ్యమంత్రి వాహన శ్రేణి


కరీంనగర్, మెదక్ జిల్లా నేతల మాటామంతి


వేదికపై వేములవాడ ఎమ్మెల్యే రమేష్, మంత్రి పద్మారావు, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్


వేదికపై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్


సభా ప్రాంగణానికి వస్తున్న కరీంనగర్ ఎంపీ వినోద్, ఎమ్మెల్యే దయాకర్ రావు, వరంగల్ నేతలు

శ్రీరామజనసాగరం

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో చేపడుతున్న శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకానికి గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం పోచంపాడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, ఖమ్మం, నిజామాబాద్ తదితర జిల్లాల నుంచి రైతులు, తెరాస శ్రేణులు భారీగా తరలివచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టు ఆవశ్యకత గురించి వివరించారు. మేడిగడ్డ నుంచి రోజుకు రెండు టీఎంసీల నీరు ఎత్తిపోసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేసితీరుతామని పేర్కొన్నారు. - ఈనాడు, నిజామాబాద్


వేదిక వద్ద ట్రాఫిక్‌ను క్రమ బద్ధీకరిస్తున్న హోం మంత్రి నాయిని


వేదిక వద్ద మంత్రి ఈటలతో ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్


ఎంపీ కవితతో మంత్రి పోచారం


జుక్కల్, బోధన్ ఎమ్మెల్యేలు హన్మంత్ షిండే, షకీల్, నిజామాబాద్ జడ్పీ ఛైర్మన్ రాజు





పునరుజ్జీవ పథకం పైలాన్ ఇదే



ప్రదర్శనతో సభా ప్రాంగణానికి వస్తున్న మత్స్యకారులు



జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు : ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శన


అభివాదం చేస్తున్న కార్యకర్తలు


వేదికపై ఎంపీ కవిత సెల్ఫీ


వరద కాలువ వద్ద ప్రత్యేక పూజలు


ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డి ఎంపీ బాల్క సుమన్ మాటామంతి


కరీంనగర్ ఎమ్మెల్యే కమలాకర్, ఎమ్మెల్సీ నారదసు లక్ష్మణ్‌రావు


ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కోనప్ప

జీకే గనిలో అవకాశాన్ని ఇవ్వాలి

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: సత్తుపల్లి జేవీఆర్ ఉపరితల గనిలో ఈపీ ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారిని కొత్తగూడెం జీకే ఉపరితల గనిలో పనిచేసే అవకాశాన్ని ఇవ్వాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి శేషయ్య డిమాండ్ చేశారు. శేషగిరి భవన్‌లో గురువారం ఏర్పాటైన సమావేశంలో శేషయ్య మాట్లాడుతూ జీకే ఉపరితల గనిలో 13 ఈపీ ఆపరేటర్ల ఖాళీలు ఉన్నట్లు తెలుస్తోందని, కొంతకాలంగా సత్తుపల్లి ఉపరితల గనిలో పనిచేస్తున్న ఉద్యోగులకు కౌన్సెలింగ్‌లో మొదటి అవకాశాన్ని ఇచ్చి వారిని ఇక్కడ నియమించాలని అన్నారు. అదే విధంగా శిక్షణ పూర్తయిన ఈ ప్రాంత అభ్యర్థులను జేవీఆర్ ఉపరితల గనిలో నియమించాలన్నారు. అందరికీ సమన్యాయం జరుగుతుందన్న విషయాన్ని గుర్తుచేశారు. సమావేశంలో సంఘం నాయకులు సముద్రాల సుధాకర్, జోషి, రంగారావు, పాషా పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న శేషయ్య

హక్కులను కాపాడేది బీఎంఎస్ మాత్రమే

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: సింగరేణిలో కార్మికుల హక్కులను కాపాడేది బీఎంఎస్ మాత్రమేనని ఆ సంఘం నాయకులు అన్నారు. గురువారం సంఘం కార్యాలయంలో పలువురు యువ కార్మికులు బీఎంఎస్‌లో చేరారు. ఇతర కార్మిక సంఘాలు కేవలం వ్యక్తిగత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పనిచేస్తుండగా బీఎంఎస్ మాత్రం కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాడుతోందన్నారు. అవసరాన్ని బట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విషయాన్ని గుర్తుచేశారు. తమ ఆందోళనతో కేంద్ర ప్రభుత్వం కదిలివచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. సంఘం కండువాలను కప్పి ఆహ్వానించారు. జేబీసీసీఐ సభ్యుడు లట్టి జగన్మోహన్, బీఎంఎస్ అధ్యక్షుడు చింతల సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మాధవ నాయక్, నాయకులు ఎం.శ్రీనివాస్, బాబూరావు, ఓదయ్య, మోహన్‌రావు, కుమారస్వామి, చంద్రశేఖర్, కమల్‌సింగ్, వీరయ్య, సారయ్య, యాకూబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



యూనియన్‌లోకి చేరిన వారితో నాయకులు

కలెక్టర్‌కు వినతి పత్రం

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీకి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో సారథి, కోటి, శివ, శాంబ, కృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం న్యాయబద్ధంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంఎస్ఎఫ్ కమిటీ పేర్కొంది. పాలకుల నిర్లక్ష్యం కారణంగా వర్గీకరణ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. అందుకోసం పాలకులపై ఒత్తిడి తెచ్చేందుకు దశలవారీ ఉద్యమాలు కొనసాగిస్తున్నామన్నారు.

కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో విద్యార్థి శ్రావ్య ఆత్మహత్య చేసుకోడానికి కారణమైన కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మడకం సతీష్, లిక్కి బాలరాజులు డిమాండ్ చేశారు. విద్యార్థిని ఆత్మహత్య చేసుకోడానికి యాజమాన్యం చేసిన మానసిక ఒత్తిడే కారణమని ఆరోపించారు. ఆ కళాశాలలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ఆనవాయితీగా వస్తున్నా అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే విచారణ నిర్వహించి గుర్తింపును రద్దు చేయాలన్నారు.

ఖమ్మంలో కళాశాలల బంద్

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాల్లో ఏబీవీపీ విద్యార్థులపై పోలీసుల లాఠీ ఛార్జికి నిరసనగా గురువారం ఖమ్మం జిల్లాలో ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో జిల్లాలో కళాశాలల బంద్ పాక్షికంగా జరిగింది. ఏబీవీపీ విద్యార్థులు ఉదయం నుంచే కళాశాలల వద్దకు చేరుకుని బంద్ పాటించాలని కోరారు. దీంతో కొన్ని కళాశాల యాజమాన్యాలు వారికి సహకరించాయి. ఈసందర్భంగా ఏబీవీపీ జిల్లా సంఘటన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఫీజు రీఎంబర్స్‌మెంట్ అడిగిన విద్యార్థులపై లాఠీఛార్జీ చేయటం అప్రజాస్వామికమన్నారు. విద్యార్థులకు ఫీజు బకాయిలు రూ.1700 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు.

స్ఫూర్తిదాయకంగా ఆవిర్భావ ఉత్సవాలు

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: విద్యార్థి ఉద్యమాలకు స్ఫూర్తిగా ఈ నెల 12నుంచి ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ తెలిపారు. గురువారం సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలలు, కళాశాలల్లో పతాకావిష్కరణ కార్యక్రమాలతో పాటు సదస్సులు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు కమిటీ కార్యాచరణను రూపొందించిందన్నారు. సమావేశంలో సంఘం జిల్లా నాయకులు చంటి, రాజు, ఫహీంఖాన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాహుల్

దుకాణాల్లో లీగల్ మెట్రాలజీ అధికారి తనిఖీలు


బియ్యం బస్తాలు కాటా వేసి కొలతలు చూస్తున్న జలీల్

ఇల్లెందు, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు దుకాణాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి జలీల్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని కొత్తబస్టాండు ప్రాంతంలోని బియ్యం, ఎరువులు, పురుగుమందులు, కిరాణ దుకాణాల్లో ఆయన తనిఖీ నిర్వహించారు. ఎలక్ట్రానిక్ కాటాలు, త్రాసులు, బాట్లు పరిశీలించారు. బియ్యం బస్తాలు, ఎరువుల బస్తాలు బరువును కాంటా వేయించి తనిఖీ చేశారు. తప్పుడు తూకాలున్న పలు దుకాణాలపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పట్టణాలు, మండలాల్లోని దుకాణాలను తనిఖీ చేస్తున్నామన్నారు. కొలతల్లో తేడాలు, బస్తాల కాంటాలో తేడాలకు పాల్పడి... వినియోగదారులు మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాల్లో ఎలక్ట్రానిక్ కాంటాలను వినియోగించాలని సూచించారు.

'నిబంధనలను అనుసరించి అనుమతుల్లేవు'

సుజాతనగర్, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మైదాన ప్రాంతంలో పలు నిర్మాణాల అనుమతులు నిబంధనలను అనుసరించి లేవని వరంగల్ రీజియన్ డ్రాఫ్ట్స్‌మెన్ రత్నకుమారి తెలిపారు. సుజాతనగర్ మండల పరిధిలోని నిర్మాణాలు, వాటి అనుమతులు తనిఖీ చేసేందుకు టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ వరంగల్ రీజనల్ కార్యాలయం నుంచి వచ్చిన ఆమె గురువారం సుజాతనగర్ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. నిర్మాణాల అనుమతులపై పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ వివరణ కోరారు. హరికృష్ణ తాను 20 రోజుల క్రితమే విధుల్లో చేరానని ఇంతకుముందు పనిచేసిన కార్యదర్శి ప్రభాకర్ తనకు పూర్తి స్థాయిలో వివరాలు అందుబాటులో ఉంచలేదని ఆమెకు వివరించారు. అయితే అందుబాటులో ఉన్న మూడు నాలుగు నిర్మాణాలు, వాటి అనుమతులు పరిశీలించిన ఆమె అనుమతులు నిబంధనలను అనుసరించి అనుమతులివ్వలేదని స్పష్టం చేశారు. పరిస్థితిని ఉన్నతాధికారులకు నివేదించానని వివరించారు. ఈ సంవత్సరం తనిఖీ పూర్తయిందని, వచ్చే సంవత్సరం తొలి లేదా రెండో త్రైమాసికంలో తిరిగి తనిఖీలకొస్తామని వివరించారు.


సుజాతనగర్ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నిస్తున్న అధికారిణి రత్నకుమారి

బీసీలు రాజకీయ శక్తిగా మారాలి

కొత్తగూడెం గణేశ్‌టెంపుల్: అన్ని రాజకీయ పార్టీలు కలిసి జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి ఒత్తిడి తేవాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాస్ కోరారు. ప్రగతినగర్‌లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. బీసీలు కలిసికట్టుగా పనిచేసి రాజకీయ శక్తిగా మారినప్పుడే రిజర్వేషన్‌ను సాధించుకోగలుగుతామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, కన్నెగంటి భిక్షపతి, శ్రీరామ్, రాము, గణేశ్, రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సమాచారం


గోదావరిఖనిలో గురువారం ఏర్పాటైన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న పవిత్రన్

జీఎస్టీపై సింగరేణిలో సదస్సులు

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: జీఎస్టీపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. కంపెనీ వ్యాప్తంగా ఉద్యోగులకు జీఎస్టీపై అవగాహన కల్పించేందుకు యాజమాన్యం నిర్ణయించింది. ఇందులోభాగంగా గురువారం గోదావరిఖనిలో రామగుండం, బెల్లంపల్లి రీజియన్ల అధికారులకు, సిబ్బందికి సదస్సును నిర్వహించారు. ఇదేవిధంగా ఇతర రీజియన్ల అధికారులు, సిబ్బంది కోసం కూడా సదస్సులను ఏర్పాటుచేయనున్నారు. కొత్తగూడెం రీజియన్‌కు సంబంధించిన అధికారులకు, సిబ్బందికి కూడా త్వరలో సదస్సును నిర్వహించేందుకు యాజమాన్యం సన్నాహాలు చేస్తోంది.

బ్యాంకు కాన్సెంట్ లేకుండా రుణాలివ్వాలి

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: దళితులకు మంజూరు చేస్తున్న రుణాలు బ్యాంకు కాన్సెంట్‌తో సంబంధం లేకుండా ఇవ్వాలని కుల వివక్ష పోరాట సమితి(కేవీపీఎస్) జిల్లా అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం జిల్లాకేంద్రంలోని మంచికంటిభవన్‌లో ఏర్పాటైన కేవీపీఎస్ జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. దళితులను రుణాల పేరిట బ్యాంకు కాన్సెంట్‌ల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగేలా చేస్తున్నారన్నారు. కార్పొరేషన్ నేరుగా మంజూరు చేయాలన్నారు. భద్రాద్రి జిల్లాలో సుమారు ఎనిమిది వేలకు పైగా దళితులు రుణాల కోసం దరఖాస్తులు చేస్తే గత సంవత్సరం ఎంపికచేసిన 771 యూనిట్లకు ఇంకా పూర్తిస్థాయిలో బడ్జెట్ విడుదల చేయకపోవడం దారుణమన్నారు. ఇందుకు కారణం బ్యాంకుల్లో సబ్సిడీ రుణం జమచేయకపోవడమే అన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల రవి, కార్యదర్శి మెరుగు ముత్తయ్య, నాయకులు మోహన్‌రావు, రాములు, వెంకటయ్య, ఆనంద్, నర్సింహారావు, రాకేష్ పాల్గొన్నారు.

శ్రావణం సందర్భంగా పాటల పోటీలు

కొత్తగూడెం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఈ నెల 13న కొత్తగూడెం ఆర్యవైశ్యసత్రంలో మహిళలకు సంప్రదాయ సినీ గీతాల పోటీలను నిర్వహించనున్నట్లు శ్రావణగీతం కన్వీనర్ సుమిత్రాదేవి గురువారం తెలిపారు. ఈ పోటీలో అన్ని వయస్సుల మహిళలు పాల్గొనవచ్చున్నారు. ప్రథమ బహుమతి రూ.2వేలు, ద్వితీయ రూ.1500, తృతీయ బహుమతి రూ.1000తోపాటు ప్రోత్సాహక బహుమతులుంటాయన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహణపై సమీక్ష

ఇల్లెందు గ్రామీణం(సింగరేణి), న్యూస్‌టుడే: ఈ నెల ఆగస్టు 15న ఏరియాలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ ఏరియా అధికారులతో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు అంశాలపై చర్చించారు. వివిధ విభాగాలు, గనులు, కార్యాలయాల్లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జేకే కాలనీ సీఆర్ క్లబ్‌లో ఉదయం 9గంటలకు జెండావిష్కరణ అనంతరం విద్యార్థులతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అధికారుల తెలియజేశారు. అదే రోజు ఉత్తమ కార్మికులను గనుల వారీగా సత్కరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో కేవోసీ పీవో వేణుగోపాల్, పీఎం లక్ష్మీనారాయణ, డీవైజీఎం నజీర్‌పాషా, ఇతర అధికారులు శ్రీనివాస్‌రావు, సుధాకర్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవం కోసం జరుగుతున్న ఏర్పాట్లను గురువారం జీఎం (సంక్షేమం, సెక్యూరిటీ) ముజాహిద్ పరిశీలించారు. ప్రకాశం మైదానంలో జరుగుతున్న పరేడ్‌ను పరిశీలించారు. వేడుకల కోసం మైదానంలో జరుగుతున్న సన్నాహక పనులను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ఈ వేడుకలకు సంస్థ ఛైర్మన్ ఎన్.శ్రీధర్ హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించారు.


కొత్తగూడెం: పరేడ్‌ను పరిశీలిస్తున్న ముజాహిద్


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ

ఖమ్మం జిల్లాలో ఆవాస ప్రాంతాలు **858**

ఇప్పుడున్న ఓవర్ హెడ్ ట్యాంకులు: **800** పైగా

కొత్తగా నిర్మించాల్సిన ట్యాంకులు: **518**

అంచనా వ్యయం రూ.**66.28** కోట్లు

ఈ ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణానికి 129 ప్యాకేజీలుగా ఏర్పాటు చేశారు. టెండర్లు నిర్వహించి గుత్తేదారులను ఎంపిక చేస్తున్నారు.

నేటి వరకు నిర్మాణం మొదలైన ఓవర్ హెడ్ ట్యాంకులు: **356**

ఇంట్రా విలేజ్ (అంతర్గత) పైప్ లైన్ నిర్మాణం చేయాల్సింది: **1150.64** కి.మీ.

అటు జలభాండాగారాలు..
ఇటు పైపులైన్లు

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే

ఖమ్మం జిల్లాలో మిషన్ భగీరథ పథకంలో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పాలేరు, వైరా సెగ్మెంట్లలో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, ఓహెచ్‌ఎస్ బీఎల్ఆర్, జీహెచ్‌ఎస్‌బీఎల్ఆర్, ప్రధాన పైపులైన్లు, ఇన్‌టేక్ వెల్స్ తదితర పనులన్నీ 90 శాతం వరకు పూర్తి కావస్తున్నాయి. ఇక గ్రామాల్లో ఇంటింటికి నల్లా బిగించి నీటిని సరఫరా చేసే పనులు మిగిలి ఉన్నాయి. ఇందులో భాగంగా ఇంట్రా విలేజ్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఇప్పుడున్న ఓవర్‌హెడ్ ట్యాంకులు ఎన్ని వినియోగించవచ్చు. ఇప్పుడున్న పైపులైన్లు ఎంత వరకు పనికొస్తాయి.. ఇంకా ఎంత మేర పైప్‌లైన్ నిర్మించాల్సి ఉంటుందనే వివరాలకు సంబంధించి అధికారులు సర్వే జరిపారు. ఆవాస ప్రాంతాల వారీగా కొత్తగా నిర్మించాల్సిన ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు, కొత్తగా నిర్మించాల్సిన పైప్‌లైన్లు వంటి వివరాలు లెక్కించి అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపగా అనుమతులు వచ్చాయి. నిధులు మంజూరు చేశారు. జిల్లాలో 800 పైగా ఓవర్ హెడ్ ట్యాంకులుండగా అదనంగా 518 ట్యాంకులు నిర్మించాలని నిర్ణయించారు. ఇందులో ఇప్పటికే వివిధ గ్రామాల్లో 356 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు ప్రారంభించారు.

★ ఇంటింటికి నల్లాలు బిగించే విధంగా పైపులైన్లు గ్రామాల్లో వీధుల వెంట వేయాల్సి ఉంది. మొదటి దశలో ఖమ్మం గ్రామీణం, కూసుమంచి, చింతకాని, తల్లాడ, తిరుమలాయపాలెం మండలాల్లోని 102 గ్రామాల్లో అంతర్గత పైపులైన్ల నిర్మాణం పూర్తయింది. ఈ 102 గ్రామాల్లో ఇంటింటికి నల్లా బిగించారు. ఇక నీరు విడుదల చేయటమే ఆలస్యం. రెండో దశలో 15 మండలాలతోపాటుగా మొదటి దశలోని 5 మండలాల్లో మిగిలిన గ్రామాల్లో అంతర్గత పైపులైన్లు 1150.64 కి.మీ. పొడవున వేయాల్సి ఉంది. అంతర్గత పైపులైన్ల నిర్మాణ పనులను గ్రామ పంచాయతీలకు అప్పగించారు. ఇందులో రూ.5 లక్షల అంచనా వ్యయంకు తక్కువగా ఉన్న పనులు గ్రామ పంచాయతీలకు అప్పగించగా తీర్మానాలు చేసి పనులు చేయాల్సి ఉంటుంది. కొన్ని గ్రామ పంచాయతీలు ముందుకు రానందున మిగిలిన పనులు ప్యాకేజీలుగా ఏర్పాటు చేసి టెండర్లు నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు.



రాజ్యాతండాలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఖమ్మం ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ మాణిక్యరావు

★ పైప్‌లైన్ నిర్మాణానికి రూ.5 లక్షలకు తక్కువ అంచనా వ్యయంతో చేపట్టాల్సిన పనులను గుర్తించారు. ఈ పనులు ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో చేయాల్సి ఉండగా పంచాయతీలు తీర్మానాలు చేయాల్సి ఉంటుంది. ఈ విధంగా మొత్తం రూ.42.49 కోట్ల పనులకు గాను 442 గ్రామ పంచాయతీల తీర్మానాలు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు అందాల్సి ఉండగా నేటి వరకు 265 తీర్మానాలు మాత్రమే అందాయి. పంచాయతీల తీర్మానం ఆధారంగా రూ.5 లక్షల వ్యయంలోపు పనులు పంచాయతీ సర్పంచి లేదా వీడీసీ (విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ) సూచించిన వ్యక్తికి పనులు అప్పగిస్తారు. గ్రామ పంచాయతీలు తీర్మానాలు చేయకపోతే మిగిలిన పనులను కలిపేసి ప్యాకేజీలుగా విభజించి టెండర్లు నిర్వహించి పనులు చేపడతారు.

★ పైప్‌లైన్ నిర్మాణానికి రూ.5 లక్షల అంచనా వ్యయం మించిన పనులను 132 ప్యాకేజీలుగా ఏర్పాటు చేశారు. వీటి విలువ రూ.42.89 కోట్లు. ఈ ప్యాకేజీలకు టెండర్లు నిర్వహించి గుత్తేదారులను ఖరారు చేసి పనులు అప్పగిస్తున్నారు.

ఉగాది నాటికి ఇంటింటికి నల్లా నీరు

మాణిక్యరావు, ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్, ఖమ్మం



వచ్చే ఉగాది నాటికి జిల్లాలోని ప్రతి ఇంటికి నల్లా అమర్చి తాగునీటిని సరఫరా చేస్తాం. ఇందుకు అనుగుణంగా పనులు వేగవంతం చేశాం. మిషన్ భగీరథ ప్రధాన పనులు వాటర్ గ్రిడ్ పరిధిలో జరుగుతున్నాయి. ఇంట్రా విలేజ్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకులు, అంతర్గత పైపులైన్ల నిర్మాణ పనులు చేయాల్సి ఉంది. ఇప్పటికే 356 ఓవర్ హెడ్ ట్యాంక్‌ల నిర్మాణం ప్రారంభించాం. పైపులైన్ పనులు త్వరలోనే ప్రారంభం అవుతుంది. గుత్తేదారులను లేదా గ్రామ పంచాయతీలకు పనులు అప్పగించే కార్యక్రమం జరుగుతోంది. మొదటి దశలో 5 మండలాల్లో 102 ఆవాస ప్రాంతాల్లో అంతర్గత పైప్‌లైన్ నిర్మించి ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చారు. మిగిలిన ఆవాస ప్రాంతాల్లో పనులు జరగాల్సి ఉంది.

ముమ్మరంగా మిషన్ భగీరథ నిర్మాణాలు

1150 కి.మీ. అంతర్గత పైప్‌లైన్

రూ.152 కోట్లు అంచనా వ్యయం

పైప్ లైన్ నిర్మాణంలో మెటీరియల్ (సామగ్రి) అంతా ప్రభుత్వమే సరఫరా చేస్తుంది. అన్ని ప్రాంతాల్లో ఒకే విధమైన నాణ్యత కలిగిన పైపులు, వాల్వ్‌లు సహా ఇతర సామగ్రి ప్రభుత్వం గుత్తేదారుకు లేదా గ్రామ పంచాయతీకి అందిస్తుంది. మిగిలిన సివిల్ పనులు మాత్రమే గుత్తేదారు లేదా గ్రామ పంచాయతీ వారు చేయాల్సి ఉంటుంది.



వైరా మండలం రెబ్బవరంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు

గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు

భద్రాచలం, న్యూస్‌టుడే: గిరిజన డిగ్రీ కళాశాలల ప్రవేశాలకు గురువారం ఎంపిక కౌన్సెలింగ్ జరిగింది. ఇందుకు భద్రాచలం బాలికల గురుకులం వేదికైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, దమ్మపేట మహిళా డిగ్రీ కళాశాలల్లో ప్రతిభ ఆదారంగా సీట్ల కేటాయింపు జరిగిందని ఆర్సీవో షేక్ బురాన్ తెలిపారు. 278 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో అత్యధిక మార్కులు సాధించినవారు కోరిన సీటు పొందినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయని వారు కూడా నేరుగా వచ్చి సీటు పొందారని తెలిపారు. అన్ని రకాల సదుపాయాలతో నాణ్యమైన విద్యాబోధన గురుకులాలలో అందిస్తున్నట్లు గురుకులాల ప్రతినిధి ఫణికుమార్ తెలిపారు. అరుణకుమారి, పద్మావతి, కృష్ణ, రాజ్యలక్ష్మి, దేవదాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్సీవో బురాన్

జాతీయ చదరంగం పోటీలు ప్రారంభం

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: అంతర్జాతీయ రేటింగ్ లభించే జాతీయ చదరంగం పోటీలు గురువారం ఖమ్మం కేఎండీసీ (కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాల)లో ప్రారంభం అయ్యాయి. పోటీలను చదరంగం సభ్యులు అనంచిన్ని వెంకటేశ్వరావు, సైదులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ చదరంగం సమాఖ్య సభ్యుడు అనంచిన్ని వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా క్రీడాకారులను అధికారిక పోటీల బరిలో నిలిపేందుకు మూడు జాతీయ టోర్నీలు నిర్వహించాలని నిర్ణయించామని, ఇప్పటికే నిర్వహించిన రెండు టోర్నీల ద్వారా 11 మంది జిల్లా క్రీడాకారులు రేటింగ్ పొంది అంతర్జాతీయ చదరంగ సమాఖ్య జాబితాలో నిలిచారన్నారు. మూడో టోర్నీ ద్వారా మరికొందరు ఇదే బాటలో ఉంటారని వివరించారు. అనంతరం చదరంగం సభ్యులు బోర్డుపై పావులు కదిపి పోటీలను ప్రారంబించారు. అయిదు రోజులు జరిగే జాతీయ పోటీలు 1600 లోపు రేటింగ్ పరిధిలో నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు చెప్పారు. టోర్నీలో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. సాయంత్రం ప్రారంభించడంతో ఒక రౌండ్ పోటీలు పూర్తి చేశారు. టోర్నీలో గెలుపొందిన వారికి రూ. 2లక్షల నగదు బహుమతులు ఉండటంతో స్థాయిగల సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ క్రీడాకారులు రంగంలో నిలిచారు. తొలి రౌండ్ ప్రారంభం అయ్యేసమయానికి 146 మంది రేటింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు.



పోటీలు ప్రారంభిస్తున్న అతిథులు

ఆరోగ్యకర సమాజంతోనే అభివృద్ధి సాధ్యం: కలెక్టర్

కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఆరోగ్యకర సమాజంతోనే అభివృద్ధిని సాధించవచ్చని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ అన్నారు. గురువారం రామవరం ప్రభుత్వోన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎంహెచ్‌ఓ దయానందస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే విజయాలను సాధించడం సాధ్యపడుతుందన్నారు. కడుపులో ఉండే నులిపురుగులు పలు అనారోగ్య సమస్యలను సృష్టిస్తాయని, వీటి నివారిస్తే విద్యార్థుల్లో ఉత్సాహం ఇనుమడిస్తుందన్నారు. జీర్ణశక్తి పెరగటంతోపాటు స్వీకరించిన ఆహారంలోని పోషకాలు శరీరానికి అందుతాయని, దీంతో చురుకుదనం పెరిగి, శారీరక, మానసిక సమస్యలు దూరమవుతాయన్నారు. బాలికల్లో రక్తహీనతకు నులిపురుగులే ప్రధాన కారణమని వాటిని పూర్తిగా నియంత్రించాలన్నారు. డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు నులిపురుగుల నివారణకు చిన్నారులకు అల్బెండెజోల్ మాత్రలను అందిస్తున్నామని, రెండేళ్లలోపు చిన్నారులకు సగం, 19ఏళ్ల లోపు వారికి ఒక మాత్ర చొప్పున అందిస్తున్నామన్నారు. ఇప్పుడు ఈ ఔషధాలను తీసుకోవడంలో విఫలమైన వారికి ఈ నెల 23న మరోసారి అందిస్తామన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి హయగ్రీవాచార్య, జిల్లా ఆర్‌బీఎస్‌కే సమన్వయకర్త డా.వినోద్, పరీక్షలాధికారి వీవీ.రామారావు, వార్డు కౌన్సిలర్ మోరె భాస్కర్, ఉపాధ్యాయులు, ఆసుపత్రి సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థికి మందుబిల్ల వేస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ, చిత్రంలో డీఎంహెచ్‌ఓ దయానందస్వామి

రాముని బాటలో నడవాలి: దేవ్‌నాథ్ జీయర్ స్వామి

పాల్వంచ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే జలగం వెంకటరావు శ్రీరాముడు చూపిన బాటలో నడుస్తున్నారని చినజీయర్ స్వామి ప్రథమ శిష్యుడు దేవ్‌నాథ్ జీయర్ స్వామి అన్నారు. గురువారం పాల్వంచ భజన మందిరం రామాలయాన్ని ఆయన దర్శించుకున్నారు. ఆలయ ఈవో రజినీకుమారి ఆలయ మర్యాదలతో, కోలాట నృత్యాలతో స్వాగతం పలికారు. ప్రధానార్చకుడు ఆనంద్‌కుమార్‌చార్యులు పూర్ణకుంభంతో స్వామిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేవ్‌నాథ్ జీయర్ స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే జలగం వెంకటరావు రాముడు బాటలో నడుస్తున్నారన్నారు. ఏళ్లనాటి భజనమందిరంలో రాముల వారిని కొలువుదీరేలా సంకల్పించారన్నారు. అనంతరం రామాయణం విశిష్టతోను వివరించారు. ఏటా సీతారామ కల్యాణం ఎందుకు జరపాలని భక్తులు అడిగి తెలుసుకున్నారు. రాముని కల్యాణం ద్వారా పుణ్యం, శాంతి కలుగుతుందని, వర్షాలు సకాలంలో కురిసి సంతోషంతో ఉంటారన్నారు. రాముడు చూపిన దారిలో నడిస్తేనే అందరూ బాగుంటారన్నారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు చలవాది ప్రకాశ్, కిశోర్, శ్యాం సుందర్‌మంత్రి, నాంపల్లి మురళి, కొత్తగూడెం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పులి గీత పాల్గొన్నారు.



రామాలయంలో పూజల్లో దేవ్‌నాథ్ జీయర్ స్వామి, ఎమ్మెల్యే జలగం

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.

★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

ప్రతిభ

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కొలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరోజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకనాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్థుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

17. కిందివారిలో విభిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేదారినాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మనిజామి 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేడ్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేడ్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహరీబ్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాలీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాలీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరశు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేడ్కర్

44. 1901 లో కొరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుఠాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేడ్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదరసాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరోజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

ప్రతిభ

Tiger State of India is...

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
a) Indian Space Research Organisation (ISRO)
b) Japan Aerospace Exploration Agency (JAXA)
c) National Aeronautics and Space Administration (NASA)
d) Russian Federal Space Agency (RFSA)

Current Affairs

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petrochemical complex in:
a) Maharashtra b) Gujarat
c) Rajasthan d) Karnataka

2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
a) Gujarat b) Haryana
c) Madhya Pradesh d) Punjab

3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
a) Union Bank of India
b) Central Bank of India
c) United Bank of India d) IDBI Bank

4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
a) Canada b) USA
c) Australia d) Russia

5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
a) Mumbai b) Allahabad
c) New Delhi d) Kolkata

6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
a) Silk Lyptonn b) Silk Fibroin
c) Silk Ranyon d) Silk Tinyton

7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
a) Diphtheria b) Tuberculosis
c) Diarrhoea d) Tetanus

8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?



a) Gaitri Issar Kumar
b) Ajit Vinayak Gupte
c) Reenat Sandhu
d) Ranjan Deepak

9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
a) 56 b) 78 c) 104 d) 146

10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
a) Sumedha Puri b) Anandita Razdan
c) Koel Agrahari d) Neeru Chadha

11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
a) South Africa b) Chile
c) Namibia d) Egypt

12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
a) $ 70 million b) $110 million
c) $150 million d) $230 million

13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?



a) Radha Menon b) Aprajita Sehgal
c) Mira Erda d) Ritu Das

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
a) 34th b) 46th c) 57th d) 75th

15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
a) Japan b) USA
c) Indonesia d) India

16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:



a) Uganda
b) Canada
c) Australia d) Israel

17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
a) Rs.20,000 b) Rs.50,000
c) Rs.1,00,000 d) Rs.2,50,000

18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
a) 2020 b) 2025 c) 2030 d) 2050

19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
a) Belarus b) Switzerland
c) Russia d) USA

20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
a) Kochi b) Palakkad
c) Udupi d) Mangalore

21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
a) GAGAN b) NavIC
c) Galileo d) None of the above

22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
a) Japan b) Germany
c) USA d) China

23. Recently P.N.Bhagwati passed away. He was the:
a) Former Chief Election Commissioner of India
b) Former Chief Justice of India
c) Former Indian cricket test team captain
d) First Chief Information Commissioner of India

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
a) Tamil Nadu b) West Bengal
c) Uttar Pradesh d) Madhya Pradesh

25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the ''National Mission on Cultural Mapping of India' at:
a) Mathura, Uttar Pradesh
b) Chitradurga, Karnataka
c) Tiruchirapalli, Tamil Nadu
d) Kurnool, Andhra Pradesh

26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
a) 50 b) 149 c) 100 d) 500

27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
a) Kolkata Metro b) Hyderabad Metro
c) Kochi Metro d) Delhi Metro

28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
a) Tapi b) Krishna
c) Narmada d) Godavari

29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
a) Karnataka b) Assam
c) Gujarat d) Rajasthan

30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of subsystems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
a) Liquid oxygen (LOX)
b) Refined kerosene (Isrosene)
c) Solid lithium (SLM)
d) Both (a) and (b)

31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
a) Prarthana Thombare and Kotomi Takahata
b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
c) Prarthana Thombare and Yu-Yun Li
d) Prarthana Thombare and Natasha Sengphrachanh

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
a) Tamil Nadu b) West Bengal
c) Goa d) Karnataka

33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
a) Israel and Egypt b) Israel and Syria
c) Israel and Libya d) Israel and Jordon

34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
a) Mysore Palace b) Taj Mahal Palace
c) Nizam Palace
d) Raja Maharanjith Singh Palace

35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
a) USA b) South Africa
c) Switzerland d) Norway

36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
a) 80 b) 10 c) 50 d) 40

37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
a) 30 b) 25 c) 20 d) 15

38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
a) FDI reforms
b) Ease of doing business
c) Scaling up physical infrastructure and competitive federalism
d) All of the above

39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
a) India b) England
c) Pakistan d) South Africa

40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
a) Sai Praneeth b) Son Wan Ho
c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	

హాయ్! బుజ్జీ!!

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బు
- కలహం = పోట్లాట

నవ్వుల జల్లులు!

శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?
తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?
బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- మంగళపెల్లి కొమురయ్య, తొర్రూరు

చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- ఎం. నాగభూషణం, మహబూబ్‌నగర్

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి

- అబ్దుల్ కలాం

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.
- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.



మీకు తెలుసా?

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW
SUNUNU SWASH
SUB.

ఐదు తేడాలు కనుక్కోండి



పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐లో వైకుంఠం చూపించినట్లు
7. ☐☐☐కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- ఆర్. టీనా శ్రీభవిష్య, విజయనగరం

మంచు గడ్డలు మునగవెందుకు?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- బి. రాజేశ్వర్, పొన్కల్

జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

ఒక్కటి చాలు


ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

జవాబులు: చిలిపిప్రశ్న: నేలపైన! సరదా వాక్యాలు: 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు ఒక్కటి చాలు: 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత ఐదు తేడాలు కనుక్కోండి: ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

కేంద్ర పథకాలను ప్రజలకు చేరవేయాలి


మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

చుంచుపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం మహిళలు, పేదలు, రైతులు, నిరుద్యోగులకు ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు చేరవేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చుంచుపల్లి మండల అధ్యక్షుడు మాళోత్ వీరూనాయక్ అధ్యక్షతన గురువారం చుంచుపల్లిలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. స్థానిక సమస్యలను కార్యకర్తలు తక్షణమే గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాంనాయక్, మండల నాయకులు రమేశ్‌బాబు, సాయిలు, వెంకటరామ్ పాల్గొన్నారు.

'విద్యార్థి ఆత్మహత్యపై విచారణ నిర్వహించాలి'

కొత్తగూడెం గణేశ్‌టెంపుల్, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ఆత్మహత్యపై విచారణ చేపట్టాలని పీడీఎస్‌యూ జిల్లా నాయకులు సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి బస్టాండ్ సెంటర్ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రైవేట్ విద్యాసంస్థ దిష్టిబొమ్మను దహనం చేశారు. సురేష్ మాట్లాడుతూ విద్యను వ్యాపారం చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రైవేటు కళాశాలల్లో ఫీజుల వేధింపులతో విద్యార్థులు మనోవేదనకు గురవుతున్నారని ఈ ఇబ్బందులు తొలగించాలని స్పష్టం చేశారు. విద్యార్థి సంఘం నాయకులు మంజుల, ముజహార్, సుమన్, సందీప్, రవికుమార్, చరణ్, శిరీష, మహేశ్వరి, శ్రీకాంత్ తదితరులు ఆందోళనలో పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్లా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 5:00 రా. 11:00)
- ★ ఆయుష్ (ఉ. 6:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 5:30, రా. 10:30,11:30)
- ★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ. 8:30, మ. 1:00, సా. 6:00, రా. 8:30)
- ★ డా. ఈటీవీ – (ఉ. 9:00, 11.00, మ. 3:30, రా. 7:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 9:30)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
- ★ ఆరోగ్యమస్తు - (ఉ. 10:30, మ. 1:30, 3:00, రా. 9:00)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హోమియో - (మ. 2:00, రా. 7:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ. 2:30, సా. 4:00, రా. 9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వామాకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహాంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

భక్తి TV **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు **ఉదయం:** 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

మా **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

HBO SIMPLY THE BEST. ఉదయం: 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టెల్స్, మధ్యాహ్నం: 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, సాయంత్రం: 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, రాత్రి: 09-00 కుంగ్ ఫూ పాండా 2.

పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ

పత్తి సాగులో సమస్యగా మారి, దిగుబడులను ప్రభావితం చేస్తున్న చీడపీడలను గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా దిగుబడులు పెరిగి లాభాలు ఆర్జించవచ్చని దుగ్గొండి వ్యవసాయాధికారి దయాకర్ తెలిపారు. బీటీ పత్తి సాగులోకి వచ్చాక కాయతొలిచే పురుగుల ఉధృతి తగ్గి, రసం పీల్చే పురుగులు, తెగుళ్ల బెడద ఎక్కువైనందున వీటి నివారణకు పంటకాలంలో కనీసం 5-8 సార్లు పురుగు మందులను పిచికారి చేయాలి.

పచ్చదోమ: వీటి పిల్ల, తల్లి పురుగులు ఆకుల అడుగు భాగంలో చేరి ఆకుల నుంచి రసాన్ని పీలుస్తాయి. ఆకులు మొదట దోనెలుగా ముడుచుకొని లేత పసుపు రంగులోకి మారి అంచులు ఎర్రబడి క్రమేపి ఎండి రాలిపోతాయి. పైరు ఎదుగుదల క్షీణించి మొగ్గలురాక దిగుబడి తగ్గుతుంది. పైరు లేతదశ నుంచి పంట చివరి దశవరకు ఈ పురుగు ఆశిస్తుంది. ఆకులపై నూగు తక్కువ ఉన్న పత్తి రకాల్లో ఎక్కువగా ఆశిస్తుంది. వర్షపాతం, మబ్బులతో కూడుకున్న వాతావరణంలో ఈ పురుగు ఎక్కువగా వృద్ధి చెందుతుంది.


పురుగులు రసంపీల్చడంతో ముడుచుకున్న ఆకులు

నివారణ చర్యలు

★ పచ్చ దోమను తట్టుకునే నూగు ఎక్కువగా ఉన్న బీటీ వంగడాలను ఎంచుకొని సాగు చేయాలి.

★ ఇమిడాక్లోప్రిడ్ లేదా థయామిథాక్సామ్‌తో విత్తనశుద్ధి చేసి విత్తడం వల్ల 30 రోజుల వరకు రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చు

★ నత్రజని ఎరువులను సరైన మోతాదులో సకాలంలో వేయాలి. లేకుంటే పురుగుల ఉధృతి పెరుగుతుంది.

★ పత్తిలో అంతరపంటగా పెసర, మినుము, సోయాచిక్కుడు, అలసంద, వంటి పంటలను సాగు చేయడంవల్ల మిత్ర పురుగులు బాగా వృద్ధి చెంది కొంతమేర పచ్చదోమ నియంత్రణకు దోహదపడుతాయి.

★ తొలిదశలో రసాయన మందులను పిచికారి చేయకుండా కాండానికి మందు పూసే పద్ధతి పాటించాలి.

★ కాండానికి మందు పూత మూడు సార్లు అనగా 30, 45 రోజులలో మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో 60 రోజుల వయస్సులో ఇమిడాక్లోప్రిడ్, నీరు 1:20 నిష్పత్తిలో వాడాలి. కాండానికి మందు పూత పద్ధతి ద్వారా పచ్చదోమను ఎటువంటి పురుగు మందులు చల్లకుండా 70-80 రోజుల వరకు అదుపు చేయవచ్చు.

★ 5 శాతం వేపగింజల కషాయం లేదా వేపనూనె 5 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.


★ పచ్చదోమకు ఎర పంటగా బెండను అక్కడక్కడ వేయాలి.

★ పత్తి పంట చుట్టూ జొన్నను రక్షణ పంటగా 2-3 వరుసలలో ఒత్తుగా వేయాలి.

★ మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, దుగ్గొండి

పెసర సాగులో యాజమాన్యం


చిత్త పురుగు తొలిచిన ఆకులు

వర్షాధారం కింద పెసర సాగు చేసిన రైతులు వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఒకటి, రెండు నీటి తడులను ఇవ్వాలని మహబూబ్‌నగర్ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ సూచించారు.

పెసరకు 20-25 రోజులకు ఒక తడి ఇవ్వాలి. మళ్లీ 40-45 రోజులకు ఒకసారి తేలికపాటి తడులు అందించాలి. పెసరకు తామర పురుగు, చిత్త పురుగు, తెల్లదోమ ఆశించవచ్చు. ఒక్కోసారి పొగాకు లద్దెపురుగు ఆశించవచ్చు. చిత్తపురుగులు పైన ఉండే రెండు ఆకులను ఆశిస్తాయి. వీటి బెడద ఎక్కువగా ఉన్నప్పుడు నివారించకపోతే 80 శాతం మొక్కలు ఈ దశలోనే చనిపోతాయి. నివారణకు 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా ఎసిఫేట్ పిచికారి చేయాలి.

★ తామర పురుగుల నివారణకు 1.5 మి.లీ., ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి. ఈ పురుగులు తొలిదశలో లేత ఆకులపై వృద్ధి చెంది ఆకుల ఆడుగు నుండి రసాన్ని పీలుస్తాయి. వీటివల్ల ఆకుముడత వైరస్ వ్యాప్తి చెందుతుంది. తెల్లదోమ నివారణకు 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ పిచికారి చేయాలి. ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతే కాకుండా ఎల్లో మొజాయిక్ వైరస్ వ్యాధిని వ్యాపింపచేస్తాయి. పొగాకు లద్దెపురుగుల నివారణకు లింగాకర్షణ బుట్టలను ఉపయోగించాలి. ఎకరాకు ఎన్‌పివి 200 ఎల్.ఇ ద్రావణాన్ని సాయంకాలం పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (వ్యవసాయం)

వర్షాతిరేకం



ఖమ్మం నగరంలోని వైరా రోడ్‌లో వాన నీటిలో ట్రాఫిక్ కష్టాలు

ఉభయ జిల్లాల్లో గత రెండు రోజులుగా భారీ వర్షాలుగా కురుస్తున్నాయి. గురువారం పలు చోట్ల కుండపోత కురిసింది. రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం నగరంలో సాయంత్రం కురిసిన వర్షానికి ప్రధాన రహదారుల్లో వరద పోటెత్తింది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు కొంత ఇబ్బంది పడ్డారు. మణుగూరులో లోతట్టు ప్రాంతాలను వరద ముంచెత్తింది. రెండు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో వర్షం పడింది.

-న్యూస్‌టుడే బృందం



ఖమ్మం నగరంలో వర్షంలో ఇబ్బందులు



ఖమ్మం: సెల్లార్‌లో నిలిచిన నీటిని మోటార్లతో తోడేస్తున్న వైనం



ఖమ్మం: జోరు వానలో మహిళలు, పిల్లల అవస్థలు



ఖమ్మం: రోడ్డుపై నీరు నిలవడంతో ప్రజలు, వాహనదారుల అవస్థలు



మణుగూరు సాంస్కృతికం: చెరువును తలపిస్తున్న సుందరయ్యనగర్ ప్రధాన రహదారి



మణుగూరు ప్రధాన రహదారి మీద ప్రవహిస్తున్న వరద

ఇన్‌స్పైర్ నామినేషన్లను పూర్తిచేయాలి

కొత్తగూడెం విద్యావిభాగం: ఇన్‌స్పైర్ నామినేషన్లను పెంచాలని, ఈ నెల 15లోగా అన్ని పాఠశాలలు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చూడాలని జిల్లా విద్యాశాఖాధికారులను ఎన్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ శేషుకుమారి ఆదేశించారు. గురువారం జిల్లాలోని అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు నామినేషన్లు పూర్తి చేసేలా చూడాలని, అటల్ ప్రయోగశాలలకు 400మంది విద్యార్థులున్న పాఠశాలలు తప్పక దరఖాస్తులు సమర్పించాలని, ఎంపికైన పాఠశాలలకు రూ.10 నుంచి రూ.15లక్షల వరకు మంజూరవుతాయని వివరించారు. విజ్ఞాన ప్రదర్శనలు, సైన్స్ ప్రయోగాలపై విద్యార్థులకు శిక్షణను ఇవ్వాలని, సెప్టెంబరులోగా జిల్లా స్థాయి పోటీలు పూర్తిచేయాలన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జి.కిషన్, ఎన్‌సీఈఆర్‌టీ సైన్స్ విభాగం ఇంఛార్జ్ సురేష్‌బాబు, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ బాధ్యులు ఎస్.మాధవరావు, జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజు, సైన్స్ కోఆర్డినేటర్ సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి డిగ్రీ మూల్యాంకనం ప్రారంభం

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ వారి మూల్యాంకనం క్యాంప్ ఖమ్మం ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమవుతుందని కళాశాల ప్రిన్సిపల్, క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ యూ. వీరభద్రయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11వతేదీ మధ్యాహ్నం 2గంటలకు యూజీ రెండో సెమిస్టర్ జండర్ సెన్సిటైజేషన్ మూల్యాంకనం ప్రారంభమవుతుందన్నారు. ఈ మూల్యాంకనానికి డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న సోషల్ సైన్సెస్ లెక్చరర్లందరూ అర్హులేనని, మూల్యాంకనంలో పాల్గొనేవారు తమ కళాశాలల నుంచి తగిన ధ్రువీకరణ పత్రాలతో ఈనెల11న మధ్యాహ్నం 2గంటలకు తమ కళాశాలలో రిపోర్ట్ చేయాలని కోరారు. పూర్తి వివరాలకు బీవీ ప్రభాకర్‌రావు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్, చరవాణి నెంబరు 98669 25897ను సంప్రదించాలని వీరభద్రయ్య సూచించారు.

అన్ని శాఖల అధికారులతో సమన్వయం పాటించాలి

జిల్లా నేర సమీక్షలో ఎస్పీ అంబర్ కిషోర్ ఝా



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అంబర్ కిషోర్ ఝా

కొత్తగూడెం నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పోలీసులు సమన్వయం పాటించాల్సిన బాధ్యత ఉందని ఎస్పీ అంబర్ కిషోర్ ఝా సూచించారు. గురువారం జిల్లా నేర సమీక్షా సమావేశాన్ని ఎస్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ల వారీగా నేరాలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఇప్పటి వరకు పరిష్కృతమైన, అపరిష్కృతంగా ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను చర్చించారు. పరిశోధనలో పాటించాల్సిన అంశాలను వివరించారు. సాంకేతికంగా పోలీసులకు అవసరమైన సదుపాయాలను కల్పించుకోడానికి వెనుకాడేది లేదన్నారు. ప్రజల్లో పోలీసులంటే న్యాయం చేస్తారనే నమ్మకం పెరిగేలా నడచుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. అందులో భాగంగా ఆపరేషన్ ముస్కాన్‌ను ప్రతీ ఒక్కరూ సొంత పనిగా భావించి నిర్వర్తించాలన్నారు. సామాజికంగా ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను నిర్వర్తిస్తూ ప్రజలతో మమేకమవ్వాలన్నారు. నకిలీ విత్తనాల విక్రయాలను నియంత్రించడంలో వ్యవసాయ శాఖాధికారులతో సమన్వయంగా కొనసాగాలన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీసు బృందాల ఆధ్వర్యంలో నకిలీ విత్తనాల నియంత్రణలో సఫలీకృతమైన విషయాన్ని ప్రస్తావించారు. నకిలీ మద్యాన్ని, కల్తీ మద్యాన్ని నియంత్రించడంలోనూ పోలీసుల భాగస్వామ్యం ఉండాలన్నారు. అందు కోసం ఆబ్కారీ అధికారులతో లైజన్ మెయింటేన్ చేస్తూ విధులను కొనసాగించాలన్నారు. ప్రధానంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పోలీసులు అందరూ భాగస్వామ్యం అందించాలన్నారు. ప్రతీ ప్రాంతంలో పోలీసులు నాటిన మొక్కలు వృక్షాలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఎస్పీలు శ్రీనివాసులు, ప్రకాశ్‌రావు, బిల్లా అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



హాజరైన డీఎస్పీలు, సీఐలు